నవతెలంగాణ
1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 20 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

దీక్షకు ఎమ్మెల్యే సంఘీభావం తెలపడం హాస్యాస్పదం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు గత శనివారం అధికార పార్టీకి చెందిన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సంఘీభావం తెలపడం హాస్యాస్పదంగా ఉందని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సోమవారం లైట్ మోటార్ డ్రైవర్స్ అసోసియేషన్ డ్రైవర్లు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా దీక్షలకు మల్లారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల నుండి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు జరుగుతున్నా ఏనాడు ఎమ్మెల్యే పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్‌ను ఒప్పించి, మెప్పించి డివిజన్ కేంద్రాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు ఉన్నప్పటికీ అది చేయకుండా ప్రతిపక్ష నాయకుడిలా సంఘీభావం తెలపడం సరికాదన్నారు. సమస్యను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

రాజ్యాధికారం వస్తేనే బహుజనుల బతుకుల్లో మార్పు

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



బహుజనులకు రాజ్యాధికారం వస్తేనే బతుకులు మారుతాయని, బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యమని బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా నాయకులు మంద పాండు అన్నారు సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో బీఎస్పీ నాయకులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు ఈనెల 20వ తేదీ సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివామ్స్ గార్డెన్ లో బహుజన దండయాత్ర పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సభలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జాతీయ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ పాల్గొంటారని తెలిపారు అదే రోజు ముస్తాబాద్ చౌరస్తా నుండి శివం గార్డెన్ వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు తెలిపారు ర్యాలీలో ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన వర్గాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ జూటాపార్టీ

- దగాకోరు నాయకుల మాటలు నమ్మొద్దు
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ కంగ్టి





కాంగ్రెస్ జూటాపార్టీ అని, ఆ పార్టీ దగాకోరు నాయకుల మాటలు నమ్మొద్దని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేకూరే సంక్షేమ పథకాలు ప్రవేశ పెడతామంటూ అబద్దపు మాటలు చెపుతూ మీముందుకు వస్తున్న జూటా కాంగ్రెస్ నాయకులను నమ్మ వద్దని అన్నారు. కంగ్టి నుంచి విడిపోయి కొత్తగా ఏర్పడిన తడ్కల్ మండల ప్రజలు మంగళవారం నిర్వహించిన కృతజ్ఞత సభకు మంత్రి హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తడ్కల్ ప్రజల ముప్పై ఏండ్ల కల ఎమ్మెల్యే భూపాలరెడ్డి సహకారంతో నిజమైందన్నారు. ప్రజలవద్దకు పాలన అందించాలనే ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం ఖేడ్‌ను రెవెన్యూ డివిజన్‌గా మార్చి మొదటి విడతలో షిర్గాపూర్, నాగల్గిద్దా మండలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డెబ్బై ఏండ్ల పాలనలో ఎందుకు మండలాలు ఏర్పాటు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉచిత కరెంటును ఉత్త కరెంటుగా మార్చి.. ఇప్పుడు ఉచిత కరెంటు ఇస్తామనడం ఎంత వరకు కరక్ట్ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉంది కదా? తెలంగాణలో హామీ ఇచ్చిన వాటిని అక్కడ అమలు చేసి ఇక్కడ మాట్లాడాలన్నారు. నాగనపల్లి, గాజులపాడు, సుక్కల్‌తీర్ధ్ గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణానికి కోటి అరవై లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. కంగ్టి అంబేద్కర్ చౌరస్తా నుంచి బీమ్రా, నాగూర్ మీదుగా బీదర్ బార్డర్ వరకు పద్దెంది కోట్ల ఇరవై మూడు లక్షల రూపాయలతో రెండు లైన్ల రోడ్డు నిర్మాణానికి మంత్రి హరీశ్‌రావు భూమిపూజ చేశారు. ఇంత అభివృధికి పాల్పడుతున్న భూపాలరెడ్డిని మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిసద్ చైర్మెన్ మంజూసిరిజైపాలిరెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక జడ్పిటిషి, లలిత ఆంజనేయులు, యంపిపి సంగీత వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎస్గి గంగారాం, కృష్ణ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు విశ్వనాథ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను నమ్మొద్దని.. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఎలా చేస్తారని మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో మంగళవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనల్లో మంత్రి పాల్గొన్నారు. ముందుగా ఖేడ్ గ్రంథాలయం ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మిచ షాది ముబారక్‌కు సంబంధించిన 500 చెక్కులు పంపిణీ చేశారు. పలువురి లబ్దిదారులకు భూ పట్టాలు, వికలాంగులకు పెరిగిన పింఛన్ చెక్కులు అందజేశారు. అనంతరం నారాయణఖేడ్ హెచ్ఆర్ ప్యాలెస్‌లో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క అభివృద్ధి కార్యాక్రమం జరగలేదన్నారు. గ్రామపంచాయతీగా ఉన్న ఖేడ్ మున్సిపాల్టీగా చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. అలాగే నియోజవకర్గంలోని ప్రజల కోరిక మేరకు కొత్తగా నిజాంపేట, ప్రస్తుతం తడ్కల్ మండలాలను ఏర్పాటు చేశరన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి నిత్యం కృషి చేస్తున్నదన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు, మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తూ.. రైతులకు సీఎం కేసీఆర్ అండగా నిలిచారన్నారు. కానీ నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాలిపోయే మోటార్లు.. పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవన్నారు. అలాంటి వారు నేడు అభివృద్ధి గురించి మాట్లాడడం విచిత్రంగా ఉన్నదన్నారు. నారాయణఖేడ్లో 30 పడకల ఆసుపత్రి ఉంటే దానిని 150 పడకల ఆసుపత్రిగా చేశామన్నారు. 30 మంది డాక్టర్లను నియమించామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూడా నిత్యం ప్రజా సేవలో ఉంటూ.. ఈ ప్రాంత అభివృద్ధికి తీవ్రంగా శ్రమిస్తున్నారన్నారు. కాబట్టి సీఎం కేసీఆర్‌కు అండగా నిలిచి మరోమారు భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపట్టేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని మంగళవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షలో విధులు నిర్వహిస్తున్న వారిని రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ విధానమే ఉండదని చెప్పిన కేసీఆర్ మాట నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారన్నారు. 180 రోజుల ప్రసూతి సెలవులు, మరణించిన ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వారు చేస్తున్న పోరాటానికి సీపీఐ(ఎం) ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నాయకులు రాజయ్య, కష్ణ, అర్జున్, సాయిలు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో ఖేడ్ అభివృద్ధి

నవతెలంగాణ పెద్ద శంకరంపేట

మంత్రి సహకారంతో నారాయణఖేడ్ అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నారాయణఖేడ్లో 150 పడకల ఆసుపత్రి, నారాయణఖేడ్ మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వైద్య సేవలు మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీవాస్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ డిపిఆర్ఓ ఏడుకొండలు ఎంపీపీ జంగం శ్రీవాస్ జెడ్పిటిసి విజయరామరాజు మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ ఎంపీటీసీలు నాయకులు సుభాష్ గౌడ్ దత్తు వేణుగోపాల్ గౌడ్ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా ఎంజేపీ క్రీడలకు సర్వం సిద్ధం

నవ తెలంగాణ - దౌల్తాబాద్



ఉమ్మడి జిల్లా మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల13 పాఠశాల విద్యార్థులు ఈనెల 21 నుండి జరిగే అండర్ 17 బాలురు ఆడేందుకు ఏర్పాట్లను ముమ్మరంగా చేపడుతున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని 450 విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొనడం జరుగుతుంది అన్నారు. ఇక్కడ విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్రానికి ఎంపిక అవడం జరుగుతుందని ఆమె తెలిపారు. పిడి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలంలో ఖాత గ్రామానికి చెందిన ఎల వజ్రవ్వ, గుడ్డి రాజయ్య గత ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఇట్టి విషయాన్ని ఆ గ్రామాల కాంగ్రెస్ పార్టి నాయకులు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి దృష్టికి తీసుకపోయారు. తక్షణమే స్పందించి మంగళవారం మృతుని కుటుంబాలను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. తనవంతు సహాయంగా ఆ రెండు కుటుంబాలకు చెరో 50 కిలోల బియ్యన్ని అందజేశారు. మృతుల కుటుంబాలు, వారి బంధువులు నిరుపేద కుటుంబాలను చేదోడు వాదోడుగా ఆదుకుంటున్నా దేవులపల్లి యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు చెలికాని యాదగిరి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాగు శ్రీకాంత్, సతయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాగుల కృష్ణ, బండారి రాజు, శివ రాత్రి తిరుపతి, పుల్లూరి రవి, ఆకుల సురేష్, భాసిరెడ్డి రాజిరెడ్డి, మంకి కనకయ్య, ఇస్కిల్లా అనిల్, రుద్రబోయిన సంపత్ పాల్గొన్నారు.

23న జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్స్ కం టోర్నీ

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 23న ఉదయం 8 గంటలకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అండర్ 14,16,18,20 బాల బాలికలకు వేరువేరుగా 400 ,1500, 3000, 5000మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో అంశాలలో సెలక్షన్స్ కం టోర్నమెంట్ ఉంటాయనీ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి వెంకటస్వామిలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఇందులో ప్రతిభ చూపించిన క్రీడాకారులు ఈ నెల 30, సెప్టెంబర్ 1న కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారని, ఆసక్తిగలవారు 22న సాయంత్రం నాలుగు గంట లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇందులో పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ మరియు మొదటి మూడు స్థానాలు సాధించిన వారికి మెరిట్ సర్టిఫికెట్లు , పతాకలు అందజేయబడతాయనీ తెలిపారు. పూర్తి వివరాలకు 9704661898, 63048 69887, 84658 68036, 9704061543 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ -దౌల్తాబాద్



ఇటీవల అనారోగ్యంతో కొంతకాలంగా బాధపడుతూ డ్రైవర్ మృతి చెందిన జీర్కపల్లి బిక్షపతి మృతి చెందిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి కుమ్మరి శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం నిత్యావసర సరుకులను అందజేయడం జరిగింది. నరేష్ ,పవన్ కళ్యాణ్ ,స్వామి, నాగరాజు, రత్నం ,రాజు, బాలరాజు, యోగి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం రాజగోపాల్ పేటకు చెందిన 20 యువతీ, యువకులకు డ్రైవింగ్ లైసెన్సు మంగళవారం పంపిణీ చేశారు.మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ డ్రైవింగ్ లైసెన్స్ ఇంచార్జ్ నిమ్మ రజనీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువతి,యువకులకు డ్రైవింగ్ లైసెన్సు లెర్నింగ్ ఇప్పించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో అందరికి కడుపు నిండా భోజనం పెట్టి ఇంటికి పంపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రంగు రాజు గౌడ్, బీఆర్ఎస్వై సోషల్ మీడియా కన్వీనర్ గోవిందారం బాలకృష్ణ, బీఆర్ఎస్వీ సోషల్ మీడియా కన్వీనర్ ఆకారం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నియంతపాలన వీడాలి

- అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి
- అంగన్వాడీ సంఘాలతో చర్చలు జరపాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం



నవతెలంగాణ - మెదక్

'బీఆర్ఎస్ నియంతపాలన వీడాలి. అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి. అంగన్వాడీ సంఘాలతో చర్చలు జరపాలి. సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ఉధృతం చేస్తాం' అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేశం అన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన కరువైందని అసహనం వ్యక్తం చేశారు. మెదక్ ఆర్డీవో కార్యాలయం ఎదుట తొమ్మిదో రోజు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెలో మంగళవారం మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడీలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలను ప్రయోగించి టీచర్లు, హెల్పర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు రిటైర్మెంట్ అయితే రూ. 2 లక్షలు, ఆయాలకు రూ. 1 లక్ష చొప్పున బెనిఫిట్స్ ఇవ్వాలని, రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలకు పెంచుతూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నెలవారీ వేతనం రూ. 26 ఇవ్వలని గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నియంతల పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు, ఉద్యోగులు తమ హక్కుల సాధన కోసం సమ్మె చేస్తే చర్చలు జరపాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉండాలన్నారు. ఇప్పటి వరకు అంగన్వాడీల. డిమాండ్ లను పరిష్కరించాలని శాంతియుతంగా ఆందోళనలు చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి సంఘాలతో చర్చలు జరపాలని, లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి దశల వారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేయనున్నట్లు వెల్లడించారు. అంగన్వాడి నాయకులు రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, స్వరూప, రిబ్కు, భాగ్య తదితరులు ఉన్నారు.

అంగన్వాడీల సమస్యలు తక్షణ పరిష్కరించాలి









సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అన్నారు. మంగళవారం బీజేఆర్ చౌరస్తాలో అంగన్వాడీలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగావారు చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ.. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించడానికి టీచర్స్ అని ముద్దు పేరు పెట్టారే తప్ప పే స్కేలు, ఉద్యోగ భద్రత, తదితర అంశాలను విస్మరించారు. కేవలం టీచర్ అనే తోక తగిలించి అంగన్వాడి టీచర్లతో అనేక పనులు చేసుకుంటూ వెట్టిచాకిరి గురి చేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటిని అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ %డ% హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పద్మ యూనియన్ నాయకులు కళావతి, లక్ష్మి, శారద టీచర్ ఆయాలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకుండా అంగన్వాడీ ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకుంటుందని అంగన్ వాడి యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు వసంత మండి పడ్డారు. మంగళవారం మండలంలోని తహసీల్దార్ కార్యా లయం వద్ద 9వ రోజు మోకాళ్ళ పై నిలబడి నిర సన తెలిపారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాధవి, రాణి, అనిత, రేణుక, జ్యోతి, వీణ, స్వప్న, శ్యామల, దేవమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ దౌల్తాబాద్ : మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులు 9వ రోజు సమ్మె సందర్భంగా వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు అనుబంధ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ మా సమస్యలు ఈ ప్రభుత్వానికి కనపడడం లేదని, వినిపించడం లేదని రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అంగన్వాడీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున సమ్మె చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కదలిక లేకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేసి హక్కులు సాధించుకునే వరకు సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగులు మంజుల, సువర్ణ, శ్యామల, కల్యాణి, లక్ష్మి, భవాని, భారతీ, నవనీత, రాధిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

నవతెలంగాణ దుబ్బాక రూరల్

అంగన్వాడీల పట్ల మొండి వైఖరి వీడాలని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి. భాస్కర్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడి ఉద్యోగుల సమ్మె 9వ రోజు సందర్భంగా వంటవార్పు కార్యక్రమం నిర్వహిస్తూ ప్రభుత్వానికి నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా వారికీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రరెడ్డి మద్దతు తెలిపారు. అనంతరం సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి భాస్కర్ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండిగా వ్యవహరించడం సరైనది కాదని విమర్శించారు. అంగన్వాడి ఉద్యోగులు ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ అనేక రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు కానీ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయకుండా అంగన్వాడి ఉద్యోగులచే వెట్టిచాకిరి చేయించుకుంటుందని మండిపడ్డారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ,రిటైర్మెంట్ బెనిఫిట్ ఆయాకు ఐదు లక్షలు టీచర్ కు 10 లక్షలు ఇవ్వాలని, అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ,రిటైర్ అనంతరం వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసి వీరి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేనియెడల ఈ సమ్మెను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి పద్మ ,నాగరాణి ,విజయ ,పద్మ, సుమతి ,బాబాయ్ ,లక్ష్మి ,రమ, మంజుల , నసీమ ,పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

ద్వేషంతో రగులుతున్న దేశంలో ప్రేమను అందించటమే కాంగ్రెస్ విధి

నవతెలంగాణ-జహీరాబాద్



వివిధ వర్గాల మధ్య ద్వేషంతో రగులుతున్న దేశంలో ప్రేమను అందించడమే కాంగ్రెస్ పార్టీ విధిగా మలుచుకున్నదని ఏఐసీసీ నాయకులు డాక్టర్ షకిల్ అహ్మద్ ఖాన్ అన్నారు. సోమవారం జహీరా బాద్ పట్టణానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఉజుమ షేక్‌తో కలిసి మాట్లాడారు. కుల, మత, ప్రాంత, భాష, విభిన్న వర్గాల ప్రజల మధ్య విద్వేషాన్ని రగిలించి అక్రమంగా అధికారాన్ని సంపాదించడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్వేష రాజకీయాలను చేస్తున్నదన్నారు. విద్వేష రాజకీయాలను రూపుమాపి దేశ ప్రజలకు ప్రేమ, స్నేహం అనే హస్తాన్ని అందించి దేశంలో శాంతి, సామరస్యాలను స్థాపించడానికే కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తున్నదన్నారు. మతతత్వ కులతత్వ బీజేపీ విద్వేష రాజకీయాలను పారద్రోలి దేశంలో సామరస్యాన్ని సాధించాలంటే దేశ ప్రజలంతా ప్రజా స్వామ్య విలువలను గౌరవించే కాంగ్రెస్ పార్టీ వెంట నిలవాల న్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి బీఆర్ఎస్ మద్దతుగా పనిచేస్తున్నదన్నారు. తెలంగాణలో ప్రభుత్వం మైనార్టీలకు ఇస్తానన్న 12 శాతం రిజర్వేషన్లు మరిచిపోయిందని, జుడిషియల్ పవర్, త్రిబుల్ తలాక్, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందించే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయన్నారు. అందువల్ల మైనార్టీలకు అండదండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీని, ఇండియా కూటమిని బలపరిచి గెలిపించాలన్నారు. ఉద్యమ సమయంలో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ఏదైనా అమలు చేశారా అని ప్రశ్నించారు. కాగా చరిత్రను మలిచే విధంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే సీడబ్ల్యూసీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించి.. ఇక్కడ చేపట్టే కార్యక్రమాలకు దిశా నిర్దేశం చేశారన్నారు. తమ ప్రభుత్వం హామీ ఇస్తే ఆచరణలో అమలు చేసే ప్రభుత్వమని.. ఇందుకు రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలలో కేవలం రూ.500కే సిలిండర్‌తో పాటు వివిధ పథకాలను విజయవంతంగా కొనసాగించడమే నిదర్శన మన్నారు. కర్ణాటక తరహాలోనే తెలంగాణలో కూడా తమ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్, నాయకులు గిరిధర్ రెడ్డి ,నరసింహారెడ్డి, బుల్లి కిషన్, భాస్కర్ రెడ్డి ,ముల్తాని, రాములు, భాస్కర్, నర్సింలు, కాజా మియా, అశోక్ అప్పారావు, రాములు యాదవ్ , హర్షద్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా వినాయక మండపాలు

నవతెలంగాణ- గజ్వేల్



అడుగడుగునా వినాయక మండపాలను ఏర్పాటు చేసి ఉత్సవ సమితీలను ఏర్పాటు చేసుకున్నారు. పోలీస్ వర్గాలు సూచించిన విధంగా పలు సూచనలు సలహాలు పాటిస్తూనే ఉత్సవ కమిటీ సొంత నిర్ణయాలు తీసుకుంది. ఒక్కొక్క గ్రామానికి 10, ఒక్కొక్క మున్సిపాలిటీలో 100కు పైగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను కొలువు తీర్చించారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఉమ్మడి ఏడు మండలాల్లో ఎక్కడ చూసినా వినాయక మండపాల దర్శనాలు ఇస్తున్నాయి. కోవిడ్ అనంతరం భారీ ఎత్తున ఏర్పాటుచేసిన సంవత్సరం అంటే ఇదేనని ఉత్సవ సమితి సభ్యులు అంటున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా వేలాది విగ్రహాలను గజ్వేల్ నియోజకవర్గంలో వినాయక ఉత్సవ సమితి నెలకొల్పింది. నియోజకవర్గంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, తూప్రాన్ గజ్వేల్ మున్సిపల్ చైర్మన్లు, గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు నెంబర్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వినాయక మండపాలను గజ్వేల్ నియోజకవర్గం లో ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రులు చూడాలని బాగా సోమవారం రాత్రి అడుగడుగునా వినాయక మండపాలు విగ్రహాలు కొలువు తీరాయి. ప్రత్యేక పూజలు అందుకుంటున్నాయి. కోట్లాది రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయా గ్రామాల మండలాల వారిగా వస్తున్న సమాచారం మేరకు తెలుస్తుంది. పోలీసు వర్గాలకు కొన్ని ఉత్సవ సమితిలు మాత్రమే సమయమైనట్టు తెలుస్తుంది. మిగతా ఉత్సవ సమితిలో చాలా చోట్ల ఏర్పాటు చేస్తున్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు


నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



ఎన్ఎఫ్ఐడబ్ల్యూ పోరాట ఫలితంగానే కేంద్రం ప్రభుత్వం దిగి వచ్చి మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుక వచ్చిందని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ పార్లమెంటు సభ్యురాలు గీతా ముఖర్జీ 1996 సెప్టెంబర్ 12 న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగిందని,అప్పటి నుండి నేటి వరకు 27 సంవత్సరాలుగా గీతా ముఖర్జీతో పాటు అనేకమంది మహిళా నేతలు దేశవ్యాప్తంగా తమ నిరసన గళాన్ని వినిపించడం జరుగుతున్నదన్నారు. అనేక సందర్భాల్లో మహిళా బిల్లు రాకుండా అడ్డుపడిన సందర్భాలున్నాయని,చివరకు ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ ద్వారా కోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. కోర్టు కూడా మహిళా బిల్లు విషయంలో సానుకూలత వ్యక్తం చేయడం జరిగిందని , అనేక మార్లు రెండు సభల్లో అనేక అడ్డంకులు ఎదుర్కొని నేడు ఆమోద ముద్ర పొందడం హర్షించ విషయం అన్నారు. ఈ విజయం పూర్తిగా మాజీ పార్లమెంట్ సభ్యురాలు గీతా ముఖర్జీకే దక్కుతుందని అన్నారు. హక్కుల సాధన కోసం మహిళ లు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాల్లు నేలవేణి స్వప్న, బండి అనసూర్య, పెద్ది నిర్మల, పొన్నాల స్వప్నశనిగరపు స్వరూప పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మర్కుక్



అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్ ఎస్సీ ఫంక్షన్ హాల్ లో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు గాను గడ నిధులను రూ.5 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి నందుకుగాను ప్రజాప్రతినిధులు సిఎం కెసిఆర్ కు,మంత్రి హరీశ్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వివిధ శాఖల అధికారులు వారి,వారి నివేధికలను సభ ముందు చదివి వినిపించారు.ఈ సందర్భంగా చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు అశోక్ మండలంలోని అన్ని గ్రామాలలో పంక్షన్ హల్ ఉండగా చేబర్తి గ్రామంలో 9 సంవత్సరాలు గడచిన పంక్షన్ హల్ నిర్మాణం చేపట్టక పోవడంతో భాదకరమన్నారు .ఈ కార్యక్రమంలో జడ్పీటిసి యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి,మర్కుక్ ఎంపీడీవో ప్రవీణ్,తహశీల్దారు చంద్రశేఖర్ రావు,ఏవో నాగేందర్ రెడ్డి, ఎంపీవో రాజలింగం, కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర, ఎంపిటీసిల పోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, ఎంపీటీసిలు గోలి నరేందర్, లక్ష్మీనర్సమ్మ తుమ్మ ధనలక్ష్మి, సర్పంచులు ప్రవీణ్, నర్సింలు, అశోక్, బాగ్య, మంజుల, గాయత్రి, ప్రసన్న, వివిధ శాఖల ఏఈలు తిర్మల్ రెడ్డి,సుదీర్, అభిలాష్,ఐకెపి ఎపిఎం కిరణ్, ఐసిడిఎస్ సూపర్ వేజర్ దుబేరరాణి, ఉపాదిహామీ సీఈ రాజు, అటవీ శాఖ సిబ్బంది జ్యోతి,ఏఈవో విష్ణు, ఉద్యానవన శాఖ అదికారి మల్లేశం, వైద్య సిబ్బంది శరీప్, తదితరులున్నారు.

రాజ్యాంగంపై అవగాహన కలిగి ఉండాలి

నవ తెలంగాణ రాయపోల్



రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, రాజ్యాంగమే ఈ దేశానికి రక్షణ అని డిబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. సోమవారం దుబ్బాక నియోజకవర్గం లో చేపట్టిన సామాజిక పరివర్తన పాదయాత్ర రాయపోల్ మండల కేంద్రంలో ముగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పరివర్తన పాదయాత్ర దళిత బహుజన ఫ్రంట్, జాతీయ మూల్ నివాస్ సంంఘ్,బహుజన్ క్రాంతి మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 10 న రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ప్రారంభమై 9 రోజుల పాటు 155 కిలోమీటర్లు 52 గ్రామాల మీదుగా సాగి మండల కేంద్రమైన రాయపోల్ లో ముగించడం జరిగిందన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని రాయపోల్, దౌల్తాబాద్, చేగుంట, భూంపల్లి అక్బర్ పేట, దుబ్బాక,మిరుదొడ్డి,తోగుట మండలాలలోని గ్రామాల మీదుగా కొనసాగింది. పాదయాత్ర వర్షాలను,ఎండలను,కాళ్ళ నొప్పులను,ౕైతం లెక్కచేయకుండా ముందుకు సాగిందన్నారు. పాదయాత్ర బృందానికి గ్రామా గ్రామాన స్వాగతం పలికి ఆహారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.వేలాది మంది రైతులను,కౌలు రైతులు, కూలీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,బీడి కార్మికులను,మహిళలు, వృద్దులు,అనాథ పిల్లలను తదితరులను కలుసుకుంటూ వారి బాధలను వింటు పాదయాత్ర లక్ష్యమైన భారత రాజ్యాంగాన్ని గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ, ఓటు హక్కు విలువను,మహనీయులైన బుద్దుడు,పూలే, అంబేద్కర్, కాన్షీరామ్ ల ఆశయాలను వివరిస్తు పాదయాత్ర ముందుకు సాగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రీయ మూల్ నివాస్ సంఘ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కుమార్,సురేందర్ సింగ్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరీ వేణు, దళిత సంఘాల నాయకులు నవీన్, శివయ్య కనకయ్య, కరుణాకర్, రాజయ్య, ఎల్లం పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఆశీస్సులు, పటాన్‌చెరు నియోజ కవర్గ ప్రజల ఆశీర్వాదంతో నిరంతరం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడ ుతున్నట్లు తెలిపారు. వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

రూ.1.75లక్షల ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ-సదాశివపేట



మండలంలోని మాచిరెడ్డిపల్లికి చెందిన ఫకీర్ మౌలాన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1.75 లక్షల విలువ గల ఎల్వోసీ మం జూరైంది. సదాశివపేటలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ మంగళవారం ఈ ఎల్వోసీని బాధితుడు కుమారుడు నిజా ముద్దీన్‌కు అందజేశారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు మంచి వైద్యం అందేలా ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్వోసీలతో ప్రభు త్వం చేయూతనిస్తున్నదన్నారు. బాధితుల తరపున సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు పెద్దగోల్ల ఆంజనేయు లు, పట్టణ అధ్యక్షులు చిల మల్లన్న, మునిపల్లి మాజీ ఎంపీపీ శివచందర్ పాటిల్, సొసైటీ వైస్ చైర్మెన్ పాండు నాయక్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు సలాహుద్దీన్, గ్రామశాఖఅధ్యక్షులు శ్రీరాములు గౌడ్, పంచాయతీ కోఆప్షన్ గ్రామరైతు కోఆర్డినేటర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భ నిరోధనపై అవగాహన

నవతెలంగాణ-జిన్నారం



మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్ కోమల తారక్ ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రి బృందం కాపర్ టీ (కృత్రిమ గర్భ నిరోధన) పై అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిన్నారం పిహెచ్‌సి డాక్టర్ కోమల్ తారక్ మాట్లాడుతూ.. జిన్నారం మండల పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాలకు సంబంధించి గ్రామాల వారీగా ఈ కార్యక్రమాలపై ప్రచారం, మహిళా మణులకు అవగాహనలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ నేపథ్య ంలోనే మంగంపేట, జిన్నారం క్లస్టర్ల నుండి పలువురు మహిళలు మంగళవారం నాటి కార్యక్ర మంలో పాల్గొన్నారని డాక్టర్ కోమల్ తారక్ తెలిపారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారికి కాపర్ టీ కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

వినాయక మండపాలను దర్శించుకున్న పాండు రంగారెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

వినాయక చవితి పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపాల్టీలో పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండు రంగారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండా లని మనస్ఫూర్తిగా ఆ వినాయకుడిని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, టిఆర్ఎస్ నాయకులు మాధవరెడ్డి, కాలనీలవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డపోతారంలో అక్రమ కట్టడాల కూల్చివేత

నవతెలంగాణ-జిన్నారం



మండల పరిధిలోని గడ్డపోతారం పారిశ్రామిక పంచాయతీ పరిధిలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను మంగళవారం కూల్చివేసినట్టు జిన్నారం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ తెలిపారు. సర్వేనెంబర్ 11కు సంబం ధించిన ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలు వెలిసినందున కూల్చి వేతలు చేపట్టినట్టు ఆర్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ జయ ప్రకాష్ బృందం పాల్గొన్నారు

వినాయక పూజలో పాల్గొన్న సీఐ శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి

వినాయక నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని బైపాస్ రోడ్డు ఆదిత్య నగర్ కాలనీలో హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా గణపతి మొదటి రోజు పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ శ్రీధర్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయకుని ఆశీస్సులు ప్రతీ ఒక్కరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాహుల్, సభ్యులు ఉదయ్, అఖిల్, సూర్య తేజ, పవన్, రాథోడ్, అనిల్,విశాల్, దర్శన్, రాఘవ, పురుషోత్తం, కిట్టు, రామ్ రెడ్డి, రఘు,అరుణ్,గోవర్ధన్, శ్రీకాంత్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ఓ వరం లాంటిది మాజీ కౌన్సిలర్ బీఆర్ఎస్ నాయకులు నామరవి కిరణ్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్యనగర్‌కు చెందిన కె.నందిని భర్త సుశీల్ కుమార్‌కు రూ.60 వేలు, శాంతినగర్ వీధిలో నివాసం ఉంటున్న మహమ్మద్ అలీముద్దీన్ తండ్రి నిస్సార్ అహ్మద్‌కి రూ.55 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నామారవి కిరణ్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న వారికి సీఎం సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతు న్నదన్నారు. కాగా సీఎం కేసీఆర్‌కు, మంత్రి హరీశ్‌రావుకు, స్థానిక నాయకులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అబ్దుల్లా, నాగేష్ తది తరులు పాల్గొన్నారు.

గణపయ్యకు ఘనమైన పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండంలోని ఖలీల్‌పూర్ శివాజీసేన ఆధ్వర్యంలో, బసంత్ పూర్, రేజింతల్, చినిగేపల్లి అన్ని గ్రామాల్లో గణనాథుడిని మండపాలలో ప్రతిష్ఠించి పూలు, పండ్లు సమర్పించి ఘనమైన పూజలు చేస్తున్నారు. కాగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హద్నూర్ పోలీసులు వినాయక మండపాల వద్ద భద్రత కోసం ఆన్లైన్ వివరాలు సేకరిస్తున్నారు. మండపాల నిర్వాహకులు వినాయ క ప్రతిష్టాపనకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

జోగిపేట : జోగిపేట పట్టణంతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఆయా దేవాలయాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు తదితరులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీమాతో రైతుకు ధీమా

నవతెలంగాణ-గుమ్మడిదల

రాష్ట్రంలో రైతు కుటుంబాలకు కేసీఆర్ ప్రభుత్వం రైతుబీమాతో ధీమాను అందిస్తున్నదని మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు అన్నారు. గ్రామానికి చెందిన చాకలి కిష్టయ్య అనే రైతు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబ సభ్యులకు గుమ్మడిదల పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఐదు లక్షల బీమా చెక్కును మండల ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రపు డీఎస్సీ మాకొద్దు

నవతెలంగాణ-కంగ్టి

ఎన్నికల జిమ్మికుతో వేసిన నామమాత్రపు డీఎస్సీ మాకొద్దని డీఎస్సీ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధానకార్యదర్శి మఠం శివనందస్వామి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పదమూడువేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పి.. ఐదు వేల పోస్టులు రిజర్వేషన్ వారీగా నేడు ప్రకటించారని.. కానీ రోస్టర్‌తో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారన్నారు. ఎన్నడూ లేనివిదంగా కేవలం ఐదు వేలతో డీఎస్సీ నోటిఫికేషన్ వేయడం.. కేవలం ఎన్నికల కోసమే అన్నారు. ప్రస్తుతం ప్రమోషన్లతో ఏర్పడుతున్న ఖాళీలతో కలిపి ఇరవై వేల టీచర్ల పోస్టులు ఖాళీలు అవుతాయని.. ఆ ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ల భర్తీల కొరకు నాలుగు లక్షల మంది వేచి చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆలోచించి అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

జర్నలిస్టుపై దాడి సరికాదు

నవతెలంగాణ-వట్‌పల్లి

విలేకర్ల పై దాడులకు పాల్పడడం సరికాదని జర్నలిస్ట్ బి.దాసయ్య అన్నారు. ఈనెల 17న అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కథనాన్ని ప్రచురించడంతో.. అల్లాదుర్గం మండలానికి చెందిన ఓ విలేకరిపై ఎంపీపీ దాడికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బాధిత విలేకరికి మునుముందు ఎలాంటి హాని జరిగినా ఎంపీపీనే బాధ్యత వహించాలన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోం..

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె.. ఆకులు తింటూ, వంటావార్పుతో నిరసనలు







నవతెలంగాణ-మునిపల్లి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట గత తొమ్మిది రోజుల నుంచి అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెను సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారానికి అంగన్వాడీలు గత తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిం చడం సరికాదన్నారు. కొన్నేండ్లుగా వారు విధులు చేస్తున్నా.. కనీస వేతనం ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి.. వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ద సౌకర్యా లు కల్పించాలన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నగేష్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూషణం, కల్లుగీత కార్మిక సంఘం కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్ సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగరాణి, లక్ష్మి, మీనాక్షి, కమల, విజయలక్ష్మి, అలవేణి, వెంకటమ్మ, నాగలత, పుష్పలత, రజిత, రేణుక పాల్గొన్నారు.

జోగిపేట : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపడుతున్న సమ్మె మంగళవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జోగిపేట తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు ఆకులు తింటూ నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకురాలు ఇందిర, శెకమ్మ, అరుణ, పార్వతమ్మ, శోభారాణి, సుమిత్ర, హిమబిందు, లక్ష్మి, సాయమ్మ, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : గత కొన్ని రోజులుగా అంగన్వాడీలు వివిధ రూపాలలో మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో వివిధ రూపాల్లో ధర్నా చేపడుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం వంటావార్పు కార్యక్రమాలు నిర్వహించి అక్కడే భోజనాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ ప్రధాన డిమాండ్లు అయిన ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్, బీమా, అలాగే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి తమకు రావాల్సిన బెనిఫిట్లు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే నేడు కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. వారి సమ్మెకు సీఐటీయూ నాయకులు మహిపాల్, చంద్రన్న తదితరులు మద్దతు తెలిపారు. అంతకుముందు మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలోని ఆశా వర్కర్ల సమ్మె నోటీసును ఆశా వర్కర్లతో మండల వైద్యాధికారికి అందజేశారు.

విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ-జహీరాబాద్



గౌరవ వేతనంతో ఏండ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లకు, ఏఎస్ఎంలకు కనీస వేతనాలను అవలుపరిచే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జ్ఞానోద యం కలిగించాలని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం దీక్షా శిబిరం వద్ద మహిళలు విగ్నేశ్వరుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి మెమోరాండాన్ని అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ (సీఐటీయూ) ప్రాజెక్టు ఉపాధ్యక్షురాలు షాహీదా, సబితా సమస్యలను పరిష్కరించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. నాయకులు టీచర్స్ సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



విధులు ప్రారంభించిన ట్రైడెంట్ కార్మికులు

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని కొత్తూరు(బి) గ్రామ పరిధిలోగల ట్రైడెంట్ చెక్కర పరిశ్రమలో కార్మిక యూనియన్ నాయకులు రాములు యాదవ్, పరిశ్రమ హెచ్ఆర్ జీఎం ప్రసాద్‌రావులు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్మికులతో విధులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాములు యాదవ్ మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ మేరకు పరిశ్రమ యజమాన్యం కార్మికులందరిని విధుల్లోకి తీసుకొని.. వారితో విధులు ప్రారంభించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్మికులందరూ ఐక్యంగా విధులు నిర్వహించి ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో క్రషర్ చేసేందుకు యజమాన్యానికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైడెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-ఝరాసంగం

మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నేడు సర్వసభ్య సాధారణ సమావేశాన్ని ఎంపీపీ కటికె.దేవదాస్ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. సుజాత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలన్నారు. ఆయా శాఖల అధికారులు పూర్తి ఆధారాలతో సకాలంలో సమావే శానికి హాజరుకావాలని పేర్కొన్నారు. హాజరు కాని అధికా రులపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని ఉట్ల గ్రామంలో ఇటీవల ప్రమాదవశత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్గమ్మ కుటుంబానికి, ప్రమాదవశాత్తు చేతు విరిగిన గోపాల్ కుటుంబాలకు రూ.5000 చొప్పున పటాన్చెరువు బహుజన నేత నీలం మధు ముదిరాజ్ ఆర్థిక సాయం అందించారని స్థానిక ఎన్ఎంఆర్ ప్రతినిధులు జుర్రు బిక్షపతి యాదవ్, బోగురూ సత్యనారాయణ ముదిరాజ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన ఉట్ల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, వీరబొయిన సాయి కుమార్, పూజారి బిక్షపతి,వనం లక్ష్మయ్య యాదవ్, జుర్రు శ్రీశైలం యాదవ్, పూజారి శ్రీను, కంచం బిక్షపతి,వీరబోయిన మురళి, బుషిగారి బిక్షపతి, బుషిగారి శ్రీశైలం,మహేష్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకర బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు





నవతెలంగాణ -జిన్నారం

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీఓ) రవీందర్ రెడ్డి హెచ్చరించారు. జిన్నారం తహసీల్దార్ కార్యాలయ్యాన్ని ఆయన మంగళశారం సందర్శించారు. రెవెన్యూ సంబంధిత అంశాలపై తహసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దారు, సర్వేయర్ తదితర అధికార బృందాలతో చర్చించారు. టీఎస్ఐఐసికి సంబంధించి కేటాయింపు, భూములు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. శివనగర్, మాదారం, జంగంపేట, జిన్నారం తదితర గ్రామాలకు సంబంధించిన భూముల అంశాలపై అధికారులతో కులంకశంగా చర్చించారు. అసైన్డ్ భూముల పట్టాదారులు తదితర విషయాలపై పూర్తి వివరాలతో నివేదికలు తయారు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్ అనురాధతో భూముల కేటాయింపు తదితర అంశాలపై ఆర్డీవో ఫోన్లో మాట్లాడారు. రెవెన్యూ సంబంధిత పనుల్లో వేగం మరింత పెరగాలని స్థానిక అధికారులు ఆదేశించారు. మాదారం గ్రామంలో భూమను చెరువుకు సంబంధించిన భూముల విషయమై ఆక్రమణలకు సంబంధించి చర్యలు తీసుకోవాలంటూ స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ కచ్చితంగా చేపట్టాలన్నారు.ఇటీవల గడ్డపోతారం పారిశ్రామికవాడలో వర్షాల నేపథ్యంలో నీట మునిగిన పరిశ్రమ లను, వరద కాలువల పరిస్థితిని ఈ సందర్భంగానే ఆర్డీవో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల తాసీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ సర్వేయర్ రామభద్రం తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ సందర్శించి.. గుమ్మడిదల గ్రామంలోని 109, అన్నారంలోని 261, అనంతారంలోని 174, 173, 57తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో వివాదస్పద సర్వే నెంబర్ల భూముల వివరాలను ఆరా తీశారు. అతి త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గుమ్మడిదల గ్రామంలోని 109 సర్వే నెంబర్ రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి రోజు వారి వివరాలను నమోదు చేయాలని మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, తహసీల్దార్ గంగాభవాని, డిప్యూటీ తహసీల్దార్ కర్ణాకర్‌రావు, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు గోవర్ధన్ రెడ్డి, సర్వేయర్ రామభద్రం, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల రెండో దశ సమ్మెకు వినతి





నవతెలంగాణ-ఝరాసంగం

గత జులై నెలలో తమ డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు 34 రోజుల సమ్మె చేపట్టిన విషయం విధితమే. ఈ సమ్మె సందర్భంగా రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ నాయకులతో కలిసి ఎంపీడీవో సుజాతకు మెమోరాండం అందజేశారు. ప్రభుత్వం తమ ప్రధాన డిమాండ్లు పరిష్కరించకుండా కేవలం చావు ఖర్చులకు, ఇన్సూరెన్స్‌కి మాత్రమే సర్క్యులర్ జారీ చేసి మోసం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో సిబ్బంది పర్మనెంట్, వేతనాల పెంపు, మల్టీపర్పస్ విధానం రద్దు, కారోబార్, బిల్ కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ కల్పిస్తూ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పంచాయతీ కార్యదర్శులను సైతం పిఆర్సి పరిధిలోకి తీసుకురా వాలని ప్రధాన డిమాండ్లతో దశల వారి పోరాటం చేయాలని, ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు కూడా వెళ్లాలని వినతిలో పేర్కొ న్నారు. అనంతరం అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపారు. మెమోరండం అందించిన వారిలో సీఐటీయూ నాయకులు మహిపాల్, చంద్రన్న, సంగమేష్ పాల్గొన్నారు.

కొండాపూర్ : మంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు మంగళవారం ధర్నా చేపట్టారు. అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బాబురావు మాట్లాడుతూ.. ఇటీవలే పంచాయతీ ఉద్యోగ కార్మికులు 34 రోజులు పాటు సమ్మె చపట్టగా.. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందిస్తూ.. సమస్యను పరిష్కరిస్తాం సమ్మె విరమించండి అని జేఏసీ నాయకత్వాన్ని రెండుసార్లు చర్చలకు పిలిచారన్నారు. కానీ సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ కార్మికులను ఈ రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు మరో పోరాటానికి సిద్ధమవుతూ రాష్ట్రంలో రెండోసారి సమ్మెలోకి వెళ్లడానికి జేఏసీ నిర్ణయించిందన్నారు. 20వ తేదీన అన్ని మండల కేంద్రాలలో ఎంపీడీవోలకు వినతిపత్రం అందించాలని.. 22 నుంచి 24 వరకు సమ్మె నోటీసులు ఇవ్వాలని, 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించాలని నిర్ణయించారన్నారు. అలాగే అక్టోబర్ 1న చేపట్టనున్న ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేసి.. అక్టోబర్ 2నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో యూనియన్ నాయకులు సంజీవులు, వెంకయ్య, రాజు, విజెందర్, మోహన్, ప్రభాకర్, లక్యా, కవిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మునిపల్లి మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మునిపల్లి



గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతులు.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలగు అంశాలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ శైలజ అధ్యక్షతన నిర్వహించగా.. సాదాసీదాగా సాగింది. సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను, అభివృద్ధి గురించి సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అధికారుల గైర్హాజరుపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని.. సర్వసభ సమావేశానికి ప్రతి అధికారి హాజరుకావాలని ఎంపీడీఓ అన్నారు. కంకోల్, చిల్లపల్లి, మునిపల్లి సర్పంచులు తమ గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. రోజుల తరబడి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా.. బర్త్ సర్టిఫికేట్ సమయానికి రావడం లేదన్నారు. కాగా ఈ సమస్యను పరిష్కరిస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చారు. మల్లికార్జున పల్లి ఎంపీటీసీ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, ఇండ్ల స్థలాలను ఇచ్చేటప్పుడు గ్రామాల్లో సభపెట్టి నిరుపేదలకు లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. కంకోల్ సర్పంచ్ విశ్వనాథం మాట్లాడుతూ.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లో భూములు కోల్పోయిన బాధితులకు కొందరికి చెక్కులు వచ్చినా.. ఇంకా చాలా మందికి రాలేదని దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చీలపల్లి సర్పంచ్ వీరన్న మాట్లాడుతూ.. తాటిపల్లి నుంచి చీలపల్లి వరకు రోడ్డు పరిస్థితి బాగోలేదని త్వరగా బాగు చేయాలని కోరారు. కాగా త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తామని ఏఈ సమాధానం ఇచ్చారు. జెడ్పీటీసీ మీనాక్షి, తహసీల్దార్ తెన్మోలి, ఎంపీడీవో హరి నందన్ రావు, వైస్ ఎంపీపీ కమ్రుద్దీన్, ఎంపిఓ అంజలీదేవి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు సర్పంచ్ పాల్గొన్నారు.

దళితులకు ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



దళితులకు ఉచిత విద్యుత్‌ను 300 యూనిట్లకు పెంచాలని, ప్రస్తుతం ఇస్తున్న 101యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అన్ని దళిత కుటుంబాలకు అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని విద్యుత్ జిల్లా కార్యాలయం ఎస్ఈ ఆఫీస్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎస్ఈకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. నేడున్న పరిస్థితుల్లో విద్యుత్ అనేది అత్యంత ముఖ్యమైనదన్నారు. ప్రస్తుతం దళితులకు 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇచ్చే 342 జీవో పూర్తి స్థాయిలో అమలు కావడం లేదన్నారు. దీంతో దళిత లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా దళితులకు ఉచిత విద్యుత్ ప్రకటించినప్పటికీ.. రాష్ట్రంలో ఎక్కడ సరిగా అమలు కావడం లేదన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే అమలుకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించకుంటే కేసులు నమోదు చేస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదన్నారు. దళితులపై విద్యుత్ అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని, లేనిపక్షంలో విద్యుత్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. 101యూనిట్ల విద్యుత్ వర్తిస్తుందని దళితులకు అవగాహన కల్పించాలన్నారు. ఢిల్లీలో 300 యూనిట్లు, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 200 యూనిట్ల వరకు దళితులకు ఉచిత విద్యుత్ అమలులో ఉన్నదని.. కాబట్టి మన రాష్ట్రంలోనూ ప్రతీ దళిత కుటుంబానికి 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి.అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, ప్రవీణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు మల్లేశం, దాసు, ప్రభాకర్, దివాకర్, సుధాకర్, నర్సింలు, నాయకులు శివ కుమార్, ఆనంద్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు







నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు పటాన్ చెరు పారిశ్రామికవాడలో మంగళవారం ఘనంగా జరిగాయి. పటాన్ చెరు పట్టణంలోని పంచముఖి హనుమాన్ దేవాలయం, హజ్రత్ సయ్యద్ నిజాముద్దీన్ షా దర్గా, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు అఫ్జల్ మాట్లాడుతూ.. అను నిత్యం, అనుక్షణం ప్రజల సంక్షేమానికి పాటుపడే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్ చెరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్ల కలకాలం వర్ధిల్లాలని వారు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఆసుపత్రి సలహా సంఘం సభ్యులు సీనయ్య, పార్టీ నాయక ులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుమ్మడిదల : పటాన్చెరువు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడిదల ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమక్షంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమక్షంలో స్థానిక సర్పంచ్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో రారాజు లాగా దూసుకుపోతున్న ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఉప సర్పంచ్ నీలం సంజీవ, శ్రీనివాస్ గౌడ్, నిఖిల్ గౌడ్, నర్సింగారావు, యాదయ్య, మోహన్, గోపి గౌడ్, మంద రమేష్, రాము, తోట నర్సింగరావు, ఎల్లయ్య, బాలరాజ్, దేవునిగారి రాము, మంగలి రమేష్, అరుణ్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
మెదక్
బుధవారం | 20 సెప్టెంబరు 2023 | www.navatelangana.com

చెట్టుకు బైక్ ఢీకొని యువకుడి మృతి




నవతెలంగాణ-చేగుంట

మండల కేంద్రంలో వినాయక చవితి పండుగ సామాను తీసుకుని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో బైకు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మక్క రాజుపేట గ్రామ శివారులో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. పోలీసు లు తెలిపినన తెలిపిన వివరాల ప్రకారం మక్కరాజుపేట గ్రామానికి చెందిన మాసాని లాలు (30) తాపీ మేస్త్రిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు సోమవారం ద్విచక్ర వాహనంపై చేగుంట మండల కేంద్రంలో వినాయక చవితి పండుగ నిర్వహణ కోసం సామాను తీసుకురావడానికి వెళ్ళాడు తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో మక్క రాజుపేట గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు లాలుకు భార్య మూడు సంవత్సరాల కుమారుడు, రెండు సంవత్సరాల కుమార్తె ఉన్నారు. ఈ మేరకు చేగుంట ఎస్సై హరీష్ గౌడ్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, శవాన్ని తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

అభివృద్ధిని ఓర్వలేకనే ఆరోపణలు



కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి

నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు అనేక ఆరోపణలు చేస్తున్నారని కల్వకుంట పీఏసీఎస్ చైర్మెన్ అందే కొండల్ రెడ్డి అన్నారు. మెదక్ నియోజకవర్గంలోనే అత్యధికంగా బీటీ రోడ్లను వేయించి లింకు రోడ్లను వేసి ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయించి బస్సు సౌకర్యాలు కల్పించారన్నారు. ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గెలిచినప్పటి నుంచి అహర్నిశలు మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారించారన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రభుత్వ ఆసుపత్రిని, మెడికల్ కాలేజ్ మంజూరి, కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడ చూసినా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే దర్శనమిస్తున్నాయన్నారు. మైనంపల్లి హనుమంతరావు గతంలో ఎమ్మెల్యేగా గెలిచి మెదక్ నియోజకవర్గానికి ఏమి అభివృద్ధి చేశారో తెలపాలని డిమాండ్ చేశారు.

నేషనల్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన ఆనంద్ కిరణ్

- పవర్ లిఫ్టింగ్ స్టేట్ ఛాంపియన్ షిప్‌లో మెదక్ యువకుడికి గోల్డ్ మెడల్
- కోచ్‌తో పాటు దాతల సహకారం కోసం ఎదురుచూపులు



నవతెలంగాణ-మెదక్

డబ్ల్యుపిసి తెలంగాణ పవర్ లిఫ్టింగ్ స్టేట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మెదక్ జిల్లా యువకుడు గాలిముట్టి ఆనంద్ కిరణ్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పథకాలను కైవసం చేసుకున్నాడు. మెదక్ పట్టణం 6వ వార్డు జంభికుంట వీధికి చెందిన ఆనంద్ కిరణ్ అనే యువకుడు ఈ నెల 16న హైదరాబాద్ భీరంగూడా పరిధిలోని అమీన్‌పూర్‌లో జరిగిన డబ్ల్యుపిసి తెలంగాణ పవర్ లిఫ్టింగ్ స్టేట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచాడు. పవర్ లిఫ్టింగ్ విభాగంలో రాష్ట్రంలో మొదటి స్థానం, బెంచ్ ప్రెస్ విభాగంలో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించడం జరిగింది. వెయిట్ లిఫ్ట్ విభాగంలో 82.5 కిలోలు, డెడ్ లిఫ్ట్ విభాగంలో 170 కిలోలు, బెంచ్ ప్రెస్ విభాగంలో 100 కిలోల పోటీల్లో సత్తాచాటారు. అక్టోబర్ నెలలో బెంగళూరులో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆనంద్ కిరణ్‌ను మెదక్ మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్, స్థానిక కౌన్సిలర్ రాగి వనజ అశోక్‌తో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు.

కోచ్‌తో పాటు దాతల సహకారం కోసం ఎదురుచూపు

సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఆనంద్ కిరణ్ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అయితే నేషనల్ పోటీల్లో పాల్గొనేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు అడ్డుకట్ట వేస్తున్నాయి. దీంతో కోచ్‌తో పాటు దాతల సహకారాన్ని కోరుతున్నాడు. గతంలో లావుగా, బొద్దుగా ఉన్న తాను జిమ్‌లో జాయిన్ అయ్యాడు. రోజువారీ పనుల్లో జిమ్ చేయడం ఫ్యాషన్‌గా మార్చుకున్నాడు. ఇదే క్రమంలో ఇన్స్టాగ్రాం, యూట్యూబ్‌లలో చేసే వ్యాయామాలను అనుసరిస్తూ జిమ్ ప్రాక్టీస్ చేసి వెయిట్ లిఫ్టింగ్‌పై మక్కువ పెంచుకోవడం జరిగింది. ఏడాదిన్నరగా కఠోర శ్రమ చేసి ఎలాంటి కోచ్ లేకుండా జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలను కైవసం చేసుకొని ఔరా అనిపించాడు. జాతీయ స్థాయిలో రాణించాలంటే కోచ్ సహకారంతో పాటు ఎంట్రీ ఫీజులు, తదితర ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని దాతలు సహకరిస్తే రాష్ట్రానికి పేరు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని ఆనంద్ కిరణ్ చెబుతున్నారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

మంత్రి హరీష్ రావు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట పట్టణ శివారులో నూతనంగా నిర్మించిన 96 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంగళవారం మంత్రి హరీష్ రావు ప్రారంభోత్సవం చేశారు. దీంతో పాటు లబ్దిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. 161వ జాతీయ రహదారి నుంచి మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామానికి రెండు కోట్ల 93 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్ద శంకరంపేట లో అంబేద్కర్ చౌరస్తా నుంచి పాలకేంద్రం వరకు రూ.1.20 కోట్లతో సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పెద్ద శంకరంపేటలోని రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో నిర్మించిన దివంగత ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర గీత పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ విగ్రాం రామాగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పిటిసి విజయరామరాజు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, నాయకులు వేణుగోపాల్ గౌడ్, సుభాష్ గౌడ్, కుంట్ల రాములు, దత్తు, సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యువత కోరిక మేరకు రూ.2 లక్షలతో వినాయక మండపం

మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తారా విష్ణువర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-చిలిపిచెడ్

చిట్కుల్ గ్రామంలో కురుమ సంఘం యువకుల కోరిక మేరకు మండల సీనియర్ కాంగెగ్రెస్ పార్టీ నాయకుడు తారా విష్ణువర్ధన్ రెడ్డి వినాయక మండప షెడ్డు నిర్మించారు. అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి తార అంజిరెడ్డి జ్ఞాపకార్థం దాదాపు రూ. 2 లక్షలతో వినాయక మండపం నిర్మించినట్లు ఆయన తెలిపారు. తండ్రి పేరుపై మందిరాలకు విరాళాలు అందజేస్తున్నానని ఆయన తెలిపారు. సేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని నిరుపేదలకు అండగా నిలుస్తానని అన్నారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తారా విష్ణువర్ధన్ రెడ్డి సొంత డబ్బులు వెచ్చించి షెడ్డు నిర్మించి గ్రామస్తులకు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు డబ్బులు ఉన్నా చేయలేను పనిని తారా విష్ణువర్ధన్ రెడ్డి చేసి చూపించారన్నారు. నిరంతరం ప్రజాసేవ కోసం పోరాడుతున్న నాయకుడు తార విష్ణువర్ధన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అఖిల్, సాయి, శ్రీకాంత్, రాకేష్, ప్రవీణ్, భూపాల్, అనిల్, ప్రశాంత్, శ్రీశైలం, గణేష్, మల్లేష్, అభిషేక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హార్టికల్చర్ ప్లాంటేషన్ సందర్శించిన డిఆర్డిఓ

నవతెలంగాణ-చిన్నశంకంపేట



చిన్న శంకరంపేట మండలం లోని కొరివిపల్లి, గవ్వలపల్లి, అంబాజీపేట గ్రామాలను మంగళవారం డిఆర్డిఓ శ్రీనివాస్ సందర్శించారు. అనంతరం ఆయా గ్రామాలలోని రోడ్ సైడ్ లో ఉన్న నర్సరీలను, అంబాజీపేటలోని హార్టికల్చర్ ప్లాంటేషన్ను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు ఏపీవో వెంకట సాయి గౌడ్, తదితరులు ఉన్నారు.

దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు

నవతెలంగాణ-నిజాంపేట 3

మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో 43 మంది రెండో విడత దళిత బంధు పథకానికి ఎంపికైన వారికి మంగళవారం ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత దళిత బంధు సంబంధించి నగరం తాండ గ్రామంలో 43 మంది లబ్ధిదారులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు బ్యాంకు మిత్ర అధికారులకు ఆధార్, పాన్ కార్డ్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు ఫారాలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరంతాండ గ్రామ సర్పంచ్ గేమ్సింగ్, ఉప సర్పంచ్ సత్తవ్వ, ఎంపీటీసీలలిత రవి,ఛానల్ మేనేజర్ వెంకటేష్, శంకరయ్య బ్యాంకు మిత్ర మురళి, రవి, తుమ్మల రమేష్, గ్రామస్తులు ఉప్పలయ్య, నర్సింలు, రఘుపతి, మధు సంజీవులు, బాలయ్య బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌లను పంపిణీ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని బి.కొండాపూర్ గ్రామంలో ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, తల్లి తండ్రి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, పాఠశాలలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమకు తెలియజేయాలని, కచ్చితంగా సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రంగయ్యగారి రాజిరెడ్డిని ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లం, నాగరాజు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు..

ధనిక తెలంగాణను ధరిద్రంగా మార్చారు

ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కే.ఏ పాల్



నవతెలంగాణ-మెదక్

ధనిక తెలంగాణను ధరిద్ర తెలంగాణా రాష్ట్రంగా బీఆర్ఎస్ పార్టీ మార్చిందని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు కేఏ పాల్ పేర్కొన్నారు. సోమవారం వినాయకచవితి పండుగను పురస్కరించుకుని మెదక్ పట్టణంలో ప్రజాశాంతి పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేఏ పాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవినీతి అప్పుల్లో ఊగిసలాడుతుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో తొమ్మిదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో రూ. 6 లక్షల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ధరణి పోర్టల్ ద్వారా రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ పాలన వద్దు అని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. మెదక్ జిల్లా బిడ్డ అయినా గద్దర్ చనిపోయే ముందు కోట్ల ఆఫర్ ఇచ్చిన తీసుకోకుండా బీఆర్ఎస్ భూస్థాపితం కావాలనే ఆకాంక్షించి ప్రజాశాంతి పార్టీ కండువా కప్పుకున్నారని తెలిపారు. ప్రజా శాంతి పార్టీని గెలిపించాలని, అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించాలని కోరినట్లు తెలిపారు.రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో వచ్చే ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ బరిలో నిలుస్తుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ ధనరాజ్ తో పాటు పలువురు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చేగుంట : మండలంలోని బోనాల గ్రామంలో ఇటీవల మరణించిన కేగార్ల భూపతి, పులిమామిడి గ్రామంలో కొమ్ము బూదయ్య, కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాములు, వారి కుటుంబ సభ్యులను మెదక్ జిల్లా బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఏ ఆపద వచ్చిన ఆపత్కాలంలో ఆదుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని రంగయ్యగారి రాజిరెడ్డి తెలిపారు. ఇబ్రహీంపూర్ పిఎసిఎస్ సొసైటీ మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకుల బిక్షపతి, లచ్చిరెడ్డి, దశరథ, ఎల్లం, నాగులు, రమేష్, బాపిరెడ్డి, నరసింహారెడ్డి, స్వామి, చింటూ, మహేష్, వేణు, రాకేష్, దీపక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బొట్టు పెట్టు కార్యక్రమంతో ఓటర్ నమోదు చేయించాలి

- జిల్లాలో జెండర్ పిడబ్ల్యుడి ఓటర్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి
- ఓటరు జాబితా పరిశీలకురాలు రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొగ్తు

నవతెలంగాణ-నర్సాపూర్

స్విప్ కార్యక్రమంలో భాగంగా బొట్టు పెట్టు కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని ఇంటింటికి తిరిగి కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలని ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొగ్తు అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో కలిసి మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో ఓటర్ నమోదు కేంద్రాన్ని సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటి అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కొత్తగా నమోదు చేసుకున్న ఓటర్లకు పోస్టల్ ద్వారా కార్డు అందుతుందన్నారు. జెండర్ రేషియో ప్రకారం మహిళా ఓటర్ నమోదు కచ్చితంగా చేయాలన్నారు. జెండర్ రేషియో సి డబ్ల్యూ డి ఓటర్లకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. స్విప్ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ స్టేషన్ పరిధిలో బీఎల్‌వోలు ఇంటింటికి తిరిగి కొత్తగా ఓటర్ నమోదును వేగవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలకురాలుగా , రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా క్రిస్టినా జెడ్ చొగ్తును ఎన్నికల కమిషన్ నియమించిందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్ జాబితాను పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆర్డిఓ శ్రీనివాసులు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, తహసీల్దార్ కమలాద్రి, సీఐ షేక్ లాల్ మదర్, రెడ్డిపల్లి సర్పంచ్ వెంకటేష్ గౌడ్, అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు ఉన్నారు.



కర్ణాటక తరహాలో తెలంగాణలో కాంగ్రెస్ విజయం ఖాయం

- బీజేపీ ప్రభుత్వానిది బ్లాక్ మెయిల్ రాజకీయం
- గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలి
- మహారాష్ట్ర మాజీ హోం మంత్రి, కొల్హాపూర్ ఎమ్మెల్యే సాతేజ్ డి పాటిల్

నవతెలంగాణ-నర్సాపూర్

రానున్న ఎన్నికల్లో కర్ణాటక తరహాలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మహారాష్ట్ర హోం మినిస్టర్ కోల్హా పూర్ ఎమ్మెల్యే సాతేజ్ డి పటిల్ అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తుక్కుగూడ విజయ బేరి సభలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో ఐదు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి అధికారంలోకి రావడం జరిగిందని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 6 గ్యారంటీ పథకాలే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పట్ల రోజురోజుకు ప్రజలు విసుగు చెందుతున్నారన్నారు . కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు. తెలంగాణ రైతులను పట్టించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇతర రాష్ట్రాల రైతులకు న్యాయం చేస్తాననడం హాస్యాస్పదమన్నారు. అడ్వర్టైజ్మెంట్ చేయడానికి డబ్బులు ఖర్చు పెడుతున్నారు తప్ప అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ఈడి, సీబీసీఐడీల పేరట ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు మాట్లాడుతూ సి డబ్ల్యూ సి సమావేశం రాష్ట్రంలో నిర్వహించడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేశం, సుదర్శన్ గౌడ్, కృష్ణ, మల్లేశం, నాయకులు అశోక్ గౌడ్, శ్రీనివాస్ గుప్తా , అశోక్, రిజ్వాన్, ఆనంద్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



కోతుల దాడిలో మహిళలకు గాయాలు




నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలో కోతుల దాడులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. వాటికి బయట ఆహారం దొరకకపోవడంతో ఏకంగా ఇళ్లల్లోకి వెళ్లి దాడులు చేస్తున్నాయి. అలాగే చేగుంట పట్టణ కేంద్రంలో మంగళవారం ఉదయం కోతులు మహిళపై దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన పేర్ల పోచమ్మ, ఇంట్లో పనులు చేసుకుంటుండగా ఇంట్లోకి చొర బడి ఆ వృద్ధురాలిపై దాడి చేసి గాయపరిచాయి. అలా ఒక్కరోజే 15 మంది వ్యక్తులపై కోతులు దాడి చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. స్థానికులు, మహిళలు కోతుల వల్ల నిత్యం నరకం అనుభవిస్తున్నామని, అలాగే నిత్యం పాఠశాలకు వెళ్లే విద్యార్థుల టిఫిన్ బాక్స్‌లపై, వ్యాపారస్తుల దుకాణాలు, పళ్ళ దుకాణాలు, తాళాలు వేసిన ఇంటికి చిన్న వెంటిలేటర్‌లో నుంచి ఇంట్లోకి వెళ్లి నిత్యవసర సరుకులతో పాటు, అన్ని చిందరవందర చేసి, వాటికి ఎదురు తిరిగితే దాడి చేస్తున్నాయి. వేలకు వేల రూపాయల సరుకులతో పాటు, ఇతర సామాన్లు కూడా ధ్వంసం అవుతున్నాయని వాపోతున్నారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎవ్వరు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకుని కోతులను పట్టించి వేరే దూర ప్రాంతాలకు వదిలిపెట్టేలా చూడాలని చేగుంట పట్టణ ప్రజలు అధికారులను ప్రజా ప్రతినిధులను వేడుకుంటున్నారు. ఇదిలాఉంటే కోతులు దాడి చేసి గాయపరిచిన వారి కుటుంబ సభ్యులు గ్రామ సర్పంచ్‌ను ఆశ్రయించారు. కోతులు గాయపరిచిన, ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయాన్ని తనతో విన్నవించగా, త్వరలో వాటిని పట్టి దూర ప్రాంతాలకు తరలించే విధంగా కృషి చేస్తానని సర్పంచి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం

- రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ
- దాద్రా నగర్ హవేలీ పీసీసీ అధ్యక్షులు, సిడబ్ల్యుసి సభ్యులు మహేష్ శర్మ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ- చేగుంట

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రతి గ్రామంలో ప్రజల వద్దకు తీసుకెళ్తామని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ, చెప్పింది చేస్తాం, చేసేది చెబుతామని దాద్రా నగర్ హవేలీ పీసీసీ అధ్యక్షులు, సిడబ్ల్యుసి మెంబర్ మహేష్ శర్మ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. చేగుంట మండలం వడియారం గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం శ్రావణ్ కుమార్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడపగడపకుకాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డు అందజేస్తామన్నారు. తుక్కుగూడ లో జరిగిన సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖర్గేలు ప్రకటించిన సంక్షేమ పథకాల గ్యారెంటీ కార్డులతో ప్రజలకు వద్దకు తీసుకువెళ్తామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా తాము కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షించిన బంగారు తెలంగాణ నిర్మాణం కాంగ్రెస్ అభివృద్ధి పథకాలతో, ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతోనే సాధ్యమవుతుందన్నారు. దేశానికి రాష్ట్రానికి సుభిక్షమైన పాలనను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ప్రజలు రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెంటారెడ్డి, మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రామ్ రెడ్డి ,నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బలరాం, యాదగిరి, కుమార్ ,రమేష్, తిరుమలేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, వడియారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే బెల్ట్స్ ప్రధానం



నవతెలంగాణ-మెదక్

మెదక్ పట్టణంలోని గుల్షన్ క్లబ్‌లో రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే బెల్ట్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు చీఫ్ ఎగ్జామినర్‌గా రెంజుకి షాటోకన్ స్పోర్ట్స్ కరాటే ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు, కరాటే సీనియర్ మాస్టర్ నగేష్ మాస్టర్, అబ్జర్వర్‌గా విద్యాసాగర్ వ్యవహరించారు. కరాటే బెల్ట్ పరీక్షకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్లో బెల్ట్ విభాగంలో శ్రీరామ్, విక్రమ్, తన్వి, సజ్జన, సరేనా శ్రీయాన్, సఫియా, ఫరీనా పూరకన్, శ్రీవర్ధన్, మనస్విని, ఆద్విక, ప్రణయప్ప, ఆరంజ్ బెల్ట్ విభాగంలో జయశ్రీ, సుహానిక, పృధ్విక, వర్షిక, గ్రీన్ బెల్ట్ విభాగంలో సాత్విక్, విహాన్, నిశ్విత, కార్తీక్, బ్లూ బెల్ట్ విభాగంలో శ్రీజ, సాన్విక, షాలోమ్, పర్పుల్ బెల్ట్ విభాగంలో రుత్వి యశ్విత రాజ్ రుత్విక్, హనుష్క చారి, సహస్ర వర్మ, బ్రౌన్ బెల్ట్ 4 విభాగంలో హన్విత, నిజజ్ఞ, మౌనిక, సచిన్, బ్రౌన్ 3 బెల్టు విభాగంలో ప్రణవి, పల్లవి, బ్రౌన్ 2 బెల్ట్ విభాగంలో కనిష్కచారి, దేవకుమార్, బ్రౌన్ 1బెల్ట్ విభాగంలో హిందూ, శాంతి కుమార్ లు ఉత్తీర్ణత సాధించినట్లు కరాటే మాస్టర్ దినకర్ తెలిపారు. ఉత్తీర్ణ సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ నగేష్ మాస్టర్ బెల్ట్స్ ప్రాధాన్యం చేశారు. ఈ కార్యక్రమంలో సూరజ్, ఐశ్వర్య, అఖిల్, రిషి పాల్గొన్నారు.

వీరగాధ 3.0 పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

30 వరకు చివరి గడువు
జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్



నవతెలంగాణ-మెదక్

కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు వీరగాధ 3.0 పేరిట ప్రత్యేక పోటీలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ తెలిపారు. 3 నుంచి 5 తరగతులు, 6 నుంచి 8 తరగతులు, 9 నుంచి10 తరగతులు 11 నుంచి12 తరగతుల విద్యార్థులను నాలుగు విభాగాలుగా విభజించినట్లు తెలిపారు. విద్యార్థులు పద్యాలు, చిత్రలేఖనం, వ్యాసరచన, మల్టీమీడియా ప్రదర్శన వంటి పోటీలలో పాల్గొనవచ్చని స్వతంత్ర సమరయోధులు, దేశ రక్షణలో భాగస్వాములైన వారి త్యాగాలు, జీవిత చరిత్రలు వంటి పలు అంశాలపై తమ ప్రతిభను చాటవచ్చన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 30 వరకు ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. జాతీయస్థాయిలో ఉత్తమమైన వంద మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నగదు బహుమతి అందజేస్తారన్నారు. అదనపు సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డిని 8328599157 సంప్రదించాలన్నారు.

బీవీ ఆర్ఐటి విద్యార్థినికి మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఫ్రీ ప్లేస్మెంట్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో సి ఎస్ సి నాలుగవ సంవత్సరం చదువుతున్న సంహిత అనె విద్యార్థినికి మైక్రోసాఫ్ట్ కంపెనీలో ఫ్రీ ప్లేస్మెంట్ అవకాశం దక్కింది. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ కళాశాలలో సిలబస్ లో భాగంగా నిర్వహించిన ఏపీటి , సి ఆర్ టి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. మూడవ సంవత్స రంలోనే మైక్రోసాఫ్ట్ కంపెనీ లో నెలకు 1,25,000 రెండు నెలలు ఇంటర్న్‌షిప్ చేరానని ఆమె తెలిపారు. ఇంటర్న్ షిప్ లో నా పని తీరు ప్రకారం నాకు సంవత్సరానికి రూ.52 లక్షలతో ఫ్రీ ప్లేస్మెంట్ ఆఫర్ అవకాశం దక్కిందన్నారు. నన్ను ప్రోత్సహించి సహకరించిన మా అధ్యాపకులు పల్లవి మేడం ,హెచ్ వో డి మధుబాబు, ప్లేస్మెంట్ ఆఫీసర్ బంగార్రాజు, ప్రిన్సిపాల్ సంజయ్ దుబే, బి వి ఆర్ ఐ టి చైర్మన్ విష్ణు రాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ ,విష్ణు విద్యాసంస్థల కార్యదర్శి ఆదిత్య విస్సం లకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు విద్యార్థిని తెలిపారు

జెడ్పీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

చిన్న శంకరంపేట మండలం జెడ్పిటిసి సభ్యురాలు స్వగ్రామం గవ్వలపల్లి పట్లోరి మాధవి రాజు తల్లి శెగ్గరి వెంకటమ్మ (65) ఆదివారం గుండెపోటుతో మరణించారు. తమ తల్లి గారి స్వగ్రామం సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలంలోని హమ్మదిపూర్ లో మంగళవారం మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చేరుకున్నారు. జెడ్పిటిసి పట్లోరి మాధవి రాజుతో పాటు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. వెంకటమ్మ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.

వాడవాడల్లో గణేష్ మండపాలు




నవతెలంగాణ-వెల్దుర్తి : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామాల్లో సోమవారం గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. మంగళవారం వేదమంత్రోత్సవాల మధ్య అంగరంగ వైభవంగా గణేషుడికి నిత్య దూపదీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టారు వారం రోజులపాటు గణేష్ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని గణేష్ వంటపాల నిర్వాహకులు తెలిపారు. తీర్థప్రసాదాలు భక్తులకు వితరణ చేస్తున్నారు. భజన కార్యక్రమాలను భక్తి భావనతో నిర్వహిస్తున్నారు కొందరు విద్యార్థులు అయితే పాఠశాలలకు వెళ్లకుండా గణేష్ మండల వద్దనే కాలయాపన చేస్తున్నారు. గణేష్ మండపాల వద్ద ఏవైనా సంఘటనలు జరిగితే పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని ఎస్ఐ మధుసూదన్ గౌడ్ తెలిపారు.

నవతెలంగాణ- కొల్చారం : మండలంలోని పైతర గ్రామంలో సోమవారం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో లక్ష్మీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి మంగళవారం ఆలయ అర్చకులు ఆచారికృష్ణ త్రిపాఠి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం వినాయక మంటపాల నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి యేటా వినాయక చవితి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందన్నారు. అలాగే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు జరుపుతామని ఇందులో భాగంగా ఆలయంలో రాత్రి వేలల్లో భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు, భక్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండలంలోని గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రత్యేకంగా యువతి యువకులు గణేష్ మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారీ గణేష్ విగ్రహాన్ని పెట్టి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గణేష్ ఉత్సవాల్లోనూ జరుపుకోవాలన్నారు. లడ్డు వేలంపాటలో కూడా పాల్గొనడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బండారి కవిత, నాగమణి, నరసవ్వ, చిన్నక్క, లావణ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పెద్ద శంకరంపేటతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఘనంగా వినాయక చవితి పండుగలను చేసుకున్నారు. ఆయా దేవాలయాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో పేట పట్టణంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని వెంకటాపూర్ కే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొమ్ము బాలయ్య మంగళవారం అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకులు కాశ బోయిన దయాకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాష బోయిన దయాకర్ మాజీ సర్పంచ్ ధర్మ రెడ్డి, బైండ్ల నందు, జనగామ స్వామి, రాజేందర్, పర్షయ్య రమేష్, శంకర్, పాల్గొన్నారు.

బీసీ బందు పథకంపై విచారణ జరిపించాలి

- సీపీఐ దూల్మిట్ట మండల కన్వీనర్ నరసింహ చారి



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకంపై విచారణ జరిపించి పేదలకు న్యాయం చేయాలని సిపిఐ ధూల్మిట్ట మండల కన్వీనర్ వలబోజు నరసింహ చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ధూల్మిట్ట మండల కేంద్రంలోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బీసీ బంధు పథకం పక్కదారి పట్టిందని, నిజమైన లబ్ధిదారులకు కాకుండా కేవలం బీఆర్ఎస్ నాయకులకే ఇచ్చారని ఆయన ఆరోపించారు. దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించి పేద బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సీపీఐ నాయకులు బండారి సిద్దయ్య, తిగుల్ల కనకయ్య, అబ్దుల్ రసూల్ తదితరులు ఉన్నారు

మండల స్థాయిలో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఇటీవల స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలలో దౌల్తాబాద్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో వాలీబాల్‌లో విజేతలుగా అండర్ 14 ఖో ఖోలో రన్నర్ అండర్ 17 బాలుర విభాగంలో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ లో రన్నర్ ఆఫ్ గా అలాగే బాలికల విభాగంలో అండర్ 14 ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ లో విజేతలుగా అండర్ 17 ఖో ఖో లో విజేతలుగా గెలుపొందడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ తాలూకా యజ్ఞశ్రీ తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఆటలలో రాణించాలన్నారు. విద్యార్థులు అందరూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. జిల్లా స్థాయి జరిగే పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ రాష్ట్ర స్థాయికి ఎంపికై పాఠశాలకు మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) సిద్దిపేటలో 21న డీఈఈటి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ నిర్వహించనున్నామని, ఈ జాబ్ మేళకు అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వార రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల టి ఎస్ కే సి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇమ్మడి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ టాస్క్ , డిఈఈటి సంస్థ తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో 25 రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి కంపనీలు పాల్గొంటారని, ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి నుంచి పి.జి స్థాయి అర్హత కలిగిన అభ్యర్థులు అందరూ పాల్గొనవచ్చని, సిద్దిపేట ప్రాంత ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చలసాని ప్రసాద్ కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు గురువారం అర్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని సూచించారు.

సీఎం మిని క్యాంప్ కార్యాలయంలో వినాయకునికి పూజలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లోని సీఎం మినీ క్యాంపు కార్యాలయంలో వంటేరు ప్రతాప్ రెడ్డి ఆరాధ్య దైవం వినాయకుడి మొదటిరోజు పూజలో పాల్గొని ప్రత్యేకమైన పూజలు చేసి గణనాథుని ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరిపైన లంబోదరుడి ఆశీర్వాదాలు ఉండాలని కోరుకున్నారన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ప్రజలందరూ గణనాథుని ఆశీర్వాదంతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పచ్చని పంటలతో సిరిసంపదలతో తులతూగాలని నిండు మనసుతో కోరుకున్నారన్నారు. గణనాథుని ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మూడో సారి అధికారం చేపట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, మర్కుక్ మండల జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం గంగిశెట్టి రవీందర్, అత్తిలి శ్రీనివాస్, గుంటూకు శిరీష రాజు, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, బొగ్గుల చందు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ, స్వామి,గోలి సంతోష్, ఉమర్ అహ్మద్, కొమ్ము నరేష్ తదితరులున్నారు

యాదవ సంఘం నిర్మాణనికి నిధులు మంజూరు

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని కోనాయపల్లి యాదవ సంఘం భవన నిర్మాణనికి మంజూరైన రూ.5 లక్షలకు సంబంధించిన పత్రాన్ని సంఘం సభ్యులకు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆగస్టు నెలలో గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా యాదవ సంఘం సభ్యులు యాదవ సంఘం భవనాన్ని నిర్మించాలని కోరారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మంజూరైన నిధులకు సంబంధినంచిన పత్రాన్ని యాదవ సంఘం అధ్యక్షుడు బాల మల్లుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి అల్లి శేఖర్ రెడ్డి, గ్రామస్తులు యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలం గొల్ల పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కోరిక మేరకు పాఠశాల విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగలను ఎడ్యుకేట్ అండ్ ఎన్ రిచ్మెంట్ ఫౌండేషన్ చైర్మన్ ప్రతిక్ శీల మంగళవారం పాఠశాల యాజమాన్య కమిటీకి అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు గార్లపాటి మధుసూదన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులకు రూ.20 వేల విలువతో కూడిన స్కూల్ బ్యాగులను విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించిన ఫౌండేషన్ సభ్యులు గార్లపాటి మధుసూదన్‌కు, సహకరించిన ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీజీ హెచ్ఎంల బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల్లో పీజీ హెచ్ఎంలు బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా నంగునూరు మండలంలో సోమవారం వివిధ ఉన్నత పాఠశాలలో నూతన ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తగిరెడ్డి దేశీరెడ్డి , నంగునూరు ఉన్నత పాఠశాలలో జి. రామస్వామి, బద్దిపడగ ఉన్నత పాఠశాలలో పద్మ, అంక్షాపూర్ ఉన్నత పాఠశాలలో నాగార్జున రెడ్డి, రాజ గోపాల్ పేట్ ఉన్నత పాఠశాలలో టి. కనకయ్య, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో సుధాకర్, గట్లమాల్యాల ఉన్నత పాఠశాలకు ఈ బదిలీలలో ఎవరు కోరుకోలేదు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రమైన నంగునూరులోని నల్లపోచమ్మ రోడ్డులో గల దేవి నవరాత్రోత్సవ మండపం సమీపంలో సాదుల రాజు ఆధ్వర్యంలో వినాయకుడి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి,సొసైటి చైర్మెన్ కోల రమేష్ గౌడ్, రహీం పాష, రేకులపల్లి వెంకట్ రెడ్డి, ఎస్.ఐ కోల కనకయ్య గౌడ్,బూరుగు శ్రీనివాస్ గౌడ్, కొల శ్రీధర్ గౌడ్, సతీష్ గౌడ్,పల్లెపు రాములు,బూర్గు కృష్ణ, పురుషోత్తం వేణు, జంగిటి అనిల్,ప్రణయ్, నితీశ్ , సాయిప్రణవ్, విష్ణుష్,పోతన మహేష్, బూర్గు మనోజ్ కూమర్ గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలంలోని లింగాయపల్లి తండాలో విఠల్ నివాసముంటున్న పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధం అయింది. విషయం తెలుసుకున్న జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ కూతుర్లు మంగళవారం రణం శ్రీనిత్యా తన పుట్టినరోజు ,ఈ నేల 29న రణం శ్రీనిధి పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు, వంట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ఉండాలనే లక్ష్యంతో వారి కుటుంబ సభ్యులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భర్త యాదగిరి, బాలు , మంజ పులియా బిక్కియ దుర్గష్ శ్రీకాంత్ ప్రకాష్ రాజు రమేష్ ధూపియా గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

నవ తెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన మ శేగ్గరి వెంకటమ్మా ఇటీవల గుండెపోటుతో మరణించారు. మంగళవారం మృతురాలి కుటుంబాన్ని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే వెంట అహ్మదీపూర్ సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నాయకులు రమేష్ గౌడ్ , నిజాం.మెదక్ జిల్లా ప్రజాప్రతినిధులు ఉన్నారు.

కాళేశ్వరం పేరిట డబ్బులు దోచుకున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-సిద్దిపేట



కాళేశ్వరం ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం పేరిట సీఎం కేసీఆర్ భారీ ఎత్తున డబ్బులు దోచుకున్నారని పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు అమరేందర్ సింగ్ ఆరోపించారు. సిద్దిపేటలో సోమవారం పీసీసీ అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ, పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో 28 వార్డు ముర్షద్ గడ్డలో గడపగడపకు పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు అమరేందర్ సింగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవినీతి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును రాష్ట్ర ప్రజల అదృష్టం మేరకు సోనియా గాంధీ ప్రకటించారన్నారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రజల బతుకులు మారుతాయి అనుకుంటే సీఎం కేసీఆర్ కుటుంబం తప్ప మిగతా ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదన్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ కోట్లాది రూపాయలు ధనాన్ని సంపాదించుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాల్సిన రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. మహిళలు, యువత ఏ వర్గానికి కూడా న్యాయం జరగలేదనీ అన్నారు. కేంద్రంలో 9 ఏళ్ల పాలనలో మోడీ నిత్యవసర సరుకులు, గ్యాస్ , పెట్రోల్ , డీజిల్ ధరలు పెంచి సామాన్యుల ప్రజల నడ్డి విరిచారని అన్నారు. కేవలం కార్పొరేట్ సంస్థలు ఆదాని, అంబానీలు బాగుపడేందుకే మోడీ పని చేశారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తుందని, అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. తుక్కుగూడ సభలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్ పథకాలను చూస్తే బీజేపీ, బీఆర్ఎస్‌కు వణుకు పుడుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించి, గ్యారెంటీ స్కీం పథకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. పట్టణంలోని 28వ వార్డులో నిర్వహించిన గడపగడపకు ప్రచారంలో ప్రజలనుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తాడూరి శ్రీనివాస్ గౌడ్, మద్ది చంద్రశేఖర్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్, బొమ్మల యాదగిరి, సూర్య వర్మ, మార్క సతీష్ గౌడ్, లక్ష్మీ, మజార్ మాలిక్ , మండల అధ్యక్షులు తప్పేట శంకర్, మిట్టపల్లి గణేష్, బిక్షపతి, రాములు, బర్మా రామచంద్రం, కళిముద్దీన్, వహాబ్, గోపికృష్ణ, గయాజుద్దీన్, రశద్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయకపోతే అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తాం

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించక పోతే అధికార పార్టీకి తగిన బుద్ధి చెబుతామని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పుట్ట రాజు అన్నారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం చేర్యాల మండల కేంద్రంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారం 9వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో చేర్యాల పట్టణ మాల మహానాడు నాయకులు కూర్చున్నారు. వారికి జేఏసీ కో చైర్మన్ ఆగంరెడ్డి పూల మాల, కండువాలు వేసి దీక్షలను ప్రారంభించారు. అంతకు ముందుకు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం జరుగుతున్న పోరాటాన్ని అధికార పార్టీ నాయకులు నిర్లక్ష్యం చేస్తూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లకపోవడం ఈ ప్రాంతానికి ద్రోహం చేయడమేనన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చేర్యాలను రెవెన్యూ డివిజన్ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అధికార బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గుస్క రాందాస్, ఏఎంసీ డైరెక్టర్ బుట్టి ఆగమల్లు,రిటైర్డ్ తహసీల్దార్ శ్రీరాం మల్లయ్య ఎనమల్ల సుదర్శన్, బుట్టి బాగయ్య, కమలాపురం కిష్టయ్య, మేడిపల్లి నర్సింహా, తాండ్ర ఆంజనేయులు, చంద శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు గుస్క వసంతి, కాటం రవీందర్, పుట్ట ఐలయ్య,సుద్దాల కనకయ్య పాకనాటి భాస్కర్, బుట్టి చందు, కాటం భాస్కర్, బడుగు శ్రీనివాస్, సుద్దాల కల్యాణి, కాటం భూషన,కాటం రాజవ్వ, కాటం సులోచన, ఎనమల్ల యాదమ్మ,సావిత్రి, గుస్క ఉమ దీక్షలో పాల్గొనగా మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తడక లింగం, కొమురవెల్లి దేవస్థాన డైరెక్టర్ కందుకూరి సిద్ధి లింగం,టీడీపీ పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి నారాయణ రెడ్డి తదితరులు సంఘీభావం తెలిపారు.

రెవెన్యూ డివిజన్ సాధకై తెలంగాణ ఉద్యమ తరహా పోరాటం

- లైట్ మోటార్స్ డ్రైవర్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి. మాలిక్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రభుత్వం ఏర్పాటు చేయకుంటే తెలంగాణ ఉద్యమ తరహాలో పోరాటం చేస్తామని లైట్ మోటార్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు ఎండి. మాలిక్ తెలిపారు. డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద చేస్తున్న రిలే నిరాహారదీక్షలు సోమవారం 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో డ్రైవర్స్, ఒనర్స్ యూనియన్ నాయకులు కూర్చున్నారు. ఈసందర్భంగా మాలిక్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన యూనియన్ చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాదించేంత వరకూ జేఏసీ నిర్వహిస్తున్న ఉద్యమంలో ముందుంటామని తెలిపారు. జేఏసీ కో చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, జేఏసీ యూత్ నియోజకవర్గ నాయకుడు గద్దల మహేందర్, మహేష్, పచ్చిమడ్ల మహేందర్ గౌడ్, పాక బాలయ్య రాచకొండ శ్రీనివాస్, తాళ్ల పల్లి పర్శరాములు, సాతెల్లి దేవయ్య, ఆడెపు చందు, ముస్త్యాల మహేందర్, పాక శ్రీనివాస్,సిర్ల మురళి, మైక్ యాదగిరి, అంబటి అంజయ్య గౌడ్, మాచర్ల మనోహర్, చుంచు పాపయ్య, శ్రీరామ్ రమేష్, మాచర్ల శ్రీనివాస్, కర్రె కరుణాకర్, ముస్త్యాల మహేష్, పూర్మ వాసుదేవ రెడ్డి, ఎండి. బాషమియా, తుమ్మలపల్లి గణేష్, పరంకుశం వెంకటేష్, ముస్త్యాల నరేష్, కర్క కిషోర్, చిలుకల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో తుగ్లక్ నాయకుల హామీలు

- ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడలో తుగ్లక్ నాయకులు ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ తుక్కుగూడలో ఇచ్చిన హామీలను తుక్కు తుక్కులేనని ఆయన విమర్శించారు. 70 సంవత్సరాల పరిపాలన కాలంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రానికి భారతదేశానికి చేసిందేమీ లేదని విమర్శించారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో స్కీములో స్కాములు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి సంక్షేమం శూన్యమన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీనా లేకుంటే ప్రాంతీయ పార్టీనా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపాలన్నారు. రాష్ట్రానికో మేనిఫెస్టో విధానం ఉంటుందా అని విమర్శించారు. మీరు హైదరాబాద్ లో చెప్పిన హామీలన్నీ ఇతర రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. వారంటీ లేని గ్యారెంటీ లేని హామీలు ఇచ్చి రాజకీయ లబ్ది కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం దాహం కోసం ఢిల్లీ నాయకులు గల్లీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాని తెలంగాణ రాష్ట్ర ప్రజలు చైతన్యవంతులన్నారు. కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికలలో ఖతం చేస్తారన్నారు.

రైతు రుణమాఫీ పై క్లారిటీ లేదు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీపై సిద్దిపేట అర్బన్ మండలంలోని రైతులకు క్లారిటీ ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సిద్దిపేట అర్బన్ మండల ప్రజా ప్రతినిధులు మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఫైర్ అయ్యారు. లక్ష రూపాయల రుణమాఫీ జరిగిన రైతులు ఎంతమంది రుణమాఫీ సంబంధిత వివరాలు ఏమిటి అనే విషయాన్ని ప్రజాప్రతినిధులు అడిగితే బ్యాంకు అధికారులుకానీ వ్యవసాయ శాఖ అధికారులు కానీ క్లారిటీ ఇవ్వడం లేదని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకు అధికారులు చులకనగా చూడడం సరికాదని ప్రభుత్వం మాఫీ చేసిన డబ్బులకు కచ్చితంగా జవాబు ఇవ్వాల్సిందేనన్నారు. అదేవిధంగా గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచడంలో నీటి సరఫరా శాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని గ్రామాల్లో నెలల తరబడి వాటర్ ట్యాంకులు శుభ్రం చేయకపోవడం వలన అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

మొక్కు తీర్చుకున్న ముదిరాజులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ముదిరాజ్ హక్కుల గర్జన ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ మహార్యాలీ విజయవంతం అయినందుకుగాను జిల్లా ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం రంగదాంపల్లి ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవిష్యత్తులో అసెంబ్లీ సీట్లు కేటాయించే పార్టీలు ముదిరాజులకు రాజకీయ వాటా కల్పించాలని నామినేటెడ్ పదవులలో ముదిరాజులకు సముచిత స్థానం కల్పించాలని ఈ సందర్భంగా భగవంతున్ని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పడిగె ప్రశాంత్, పుల్లూర్ సుధాకర్, ఏదుల నర్సింహులు, తోడేంగల నవీన్, సిద్దరబోయిన శ్రీనివాస్, తాటికొండ రమేష్, మేడికాయల వెంకటేశం, స్వామి, వెంకటేశ్వర్లు, పడిగె లింగం తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ-గజ్వేల్

నిరుపేదలకు ఒక వరం లాంటిది సీఎంఆర్ఎఫ్ అని కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని 12వ వార్డ్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి సహకారంతో తమ వార్డ్ సభ్యులు మమత కు రూ.44000 చెక్కు ను అందజేసినట్లు తెలిపారు. అలాగే ఎజాసోద్దిన్‌కు రూ.40000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశామన్నారు. సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు అండగా ఉంటారని ముచ్చటగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

సొసైటీ అవిశ్వాసం వాయిదా

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డిలపై, పాలకవర్గం సభ్యులు ఆగస్టు, 21, 2023న సిద్దిపేట జిల్లా డీసీఓకు 9 మంది పాలకవర్గ సభ్యులతో అవిశ్వాస పత్రాన్ని అందజేశారు, ఈ నెల 19న అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించేందుకు మండల కేంద్రంలో క్యాష్ కౌంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ డిసిఓ కరుణ ఉదయం 11 గంటలకు హాజరు కావలసి ఉండగా 12.30 గంటలకు హాజరయ్యారు. అవిశ్వాస సమావేశానికి తానే సమయానికి రాకపోవడంతో అవిశ్వాసాన్ని వాయిదా వేసినట్లు డీసీఓ కరుణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్‌లపై పాలకవర్గం సభ్యులు అవిశ్వాసాన్ని పెట్టిన పాలకవర్గం సభ్యులు కొరెడ్ల శ్రీధర్ రెడ్డి, కొండ అంజయ్య దాసారం శోభ, భూక్య జగన్, మేక మల్లేశం, దేవునూరి దేవదాసు, నారోజు శ్రీనివాస్, ఉట్కూరి మల్లేశం, లు హాజరయ్యారని, సమయానికి తాను రాకపోవడం వల్ల అవిశ్వాసాన్ని వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. తిరిగి ఈ నెల 20వ తేదీన ఉదయం 11 గంటలకు రేబర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో అవిశ్వాసంపై ఓటింగ్ ఉంటుందని ఆమె తెలిపారు. సభ్యులందరూ సమయానికి రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ గౌతమ్, సీఈవో బోయిని శ్రీధర్, తదితరులు ఉన్నారు.

మట్టి ప్రతిమలతో పర్యావరణ పరిరక్షణ

నవతెలంగాణ-బెజ్జంకి

వినాయక నవరాత్రోత్సవాల్లో మట్టితో తయారుచేసిన ప్రతిమలను వినియోగించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చునని సర్పంచ్ రాగుల మొండయ్య సూచించారు. సోమవారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామ పంచాయతీ అధ్వర్యంలో గ్రామస్తులకు మట్టి వినాయక ప్రతిమలను సర్పంచ్ మొండయ్య పంపిణీ చేశారు.బేగంపేటలో బీఆర్ఎస్ యువజన నియోజకవర్గ నాయకుడు కొర్వి తిరుపతి స్వంత ఖర్చులతో గ్రామస్తులకు మట్టి ప్రతిమలను పంపిణి చేశారు.అయా గ్రామాల గ్రామస్తులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథుడి ప్రతిమలు

నవతెలంగాణ-బెజ్జంకి

గణేశ్ నావరాత్రోత్సవాల్లో బాగంగా మండలంలోని అయా గ్రామాల్లో సోమవారం భక్తి శ్రద్ధలతో వైభవంగా గణనాథుల ప్రతిమలు కొలువుదీరాయి. ఈ యేడు భారీ ప్రతిమలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మండపాల ఏర్పాటుకు ప్రాధాన్యతను ఇచ్చారు.మండల కేంద్రంలో నిర్వహకులు ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలు ప్రత్యేక అలంకరణతో ప్రత్యేకార్షణగా నిలిచాయి.

ప్రచారంలో మర్కుక్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలంలోని నర్సాపూర్ గ్రామంలో శనివారం డిసిసి జిల్లా అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట ఆంక్షారెడ్డిల ఆధ్వర్యంలో ,మహారాష్ట్రలోని ముంబై కాంగ్రెస్ చీఫ్,జిల్లా కాంగ్రెస్ పరిశీలకులు భాయ్ జగ్తాప్ నేతృత్వంలో ఎన్నికల హామీలను ఇంటింటా ప్రచారం నిర్వహించారు .ఈ ప్రచార కార్యక్రమానికి మర్కుక్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో వెళ్ళి ఇంటింటా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు గుర్రాల నర్సింలు, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి,డేగల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్

మండలంలో అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రాహాలను ప్రతిష్టించి, నిర్వహకులు,భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాములపర్తి సీతా రామాంజనేయ దేవాలయం లో,మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు హరి పంతులు,మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, బీఆర్ ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి,మేకల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు తదితరులు న్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- గజ్వేల్

వైద్య విద్యా రంగంలో తెలంగాణ ప్రభుత్వం వినూత్న విప్లవాని పల్లెకు అందిస్తుందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన కుంట విమల 30000 శిగుల్ల మధు 28000,శిగుళ్ల మల్లేశం, 14500 , భీమ లింగం 60000,తలారి స్వామి 60000, మమత 14500, మంద భాస్కర్32500,మంద స్వామి 39000, లక్ష్మీ 25000 వీరంతా గతంలో అనారోగ్యంతో బాధపడి హాస్పిటల్ లో వైద్యం తీసుకున్నారు.వారికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీష్ రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు 303500 రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో ఆప్షన్ అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, వార్డు సభ్యులు నాంపల్లి, బీఆర్ఎస్ నాయకులు రామగౌడ్, వడ్ల నరేష్, బాలయ్య , సంతోష్, యాదగిరి, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతుల పంపిణీ

నవతెలంగాణ- గజ్వేల్

వినాయక చవితి రోజున 1000కి పైగా మట్టి గణపతులను పంపిణీ చేశారు. గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు చిత్రీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 గణపతుల నుండి మొదలుకొని నేడు వేలాది మందికి అందిస్తున్నామన్నారు. గత19 సంవత్సరాల నుండి భక్తులు స్వయంగా ఇంటికి వచ్చి మట్టి గణపతులను తీసుకెళ్తున్నారని, వారికి ప్లాస్టరాఫ్ ప్యారిస్ వల్ల జరిగే వాతావరణ కాలుష్యాన్ని వివరించి అందిస్తున్నమన్నాడు. మట్టి గణపతే శ్రేయస్కరం ప్రతి ఒక్కరు మట్టి గణపతినే పూజించాలన్నారు.

ట్రెస్మా మండల అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

ఇటీవల తెలంగాణ రాష్ట్ర బీసీకమిషన్ చైర్మన్ శ్రీ కృష్ణ మోహన్ రావ్, సుప్రసిద్ధ కవి గాయకులు జయరాజు గారి చేతుల మీదుగా దుబ్బాక ట్రెస్మా మండల అధ్యక్షులు రవీందర్ ఉపాధ్యాయ రత్న అవార్డు (2023)ను హైద్రాబాద్ లో పొందారు. ఐతే వారినీ మంగళవారం సిద్దిపేట జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు ఎండీ సాదిక్ , విజ్ఞాన్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ చుక్క ఆంజనేయులు, ఎస్ఆర్ బీఈడీ కళాశాల ఇన్చార్జ్ కర్ణాకర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.ఈ సందర్భంగా కే.రవీందర్ దుబ్బాక మండల ట్రెస్మా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఈ అవార్డ్ తో తనపై మరింత బాధ్యతలు పెరిగాయన్నారు. విద్యారంగంలో మరిన్ని ఉత్తమమైన సేవలను అందించడానికి కృషి చేస్తానన్నారు.తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన స్నేహితులకు, శ్రేయోభిలాషులకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఘనంగా గణపతి ఉత్సవాలు

నవతెలంగాణ-సిద్దిపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం వాడవాడలా, ప్రజలు తమ ఇండ్లలో గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తమ ఇండ్లలో ఉదయం గౌరీ పూజలు నిర్వహించారు. పురుషులు గణపతి ప్రతిమలను ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలను చేసి, ఉండ్రాలు, ప్రత్యేకమైన పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. వాడవాడలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను నిర్వాహకులు విద్యుత్ దీపాలతో, ఇతర అలంకరణ వస్తువులతో అందంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలను పంచిపెట్టారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు కేసీఆర్ ఘనత

నవతెలంగాణ-గజ్వేల్

మహిళా రిజర్వేషన్ బిల్లు లోకసభలో చర్చకు వచ్చిందంటే బిల్లు ఆమోదం పొందిందంటే సీఎం కేసీఆర్ కృషి చేశారని ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవే రవీందర్, గజ్వేల్, మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, కరుణాకర్ రెడ్డి అన్నారు. గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు ముందడుగు వేయడం శుభపరిణామమన్నారు. బీఆర్ఎస్ కృషితోనే కేంద్రం దిగివచ్చి మహిళా రిజర్వేషన్లపై ప్రధానమంత్రి మోడీ పార్లమెంట్లో మాట్లాడడం జరిగిందన్నారు. నేడు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం బిటిఆర్ఎస్, కల్వకుంట్ల కవిత కృషి ఉందన్నారు.

తోటపల్లిలో తాటి మొక్కలు

నవతెలంగాణ-బెజ్జంకి

గౌడ కులస్తుల జీవనోపాధి కోసం తాటి మొక్కలు నాటినట్టు సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తోటపల్లి పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ప్రభుత్వం పంపిణీ చేసిన తాటి మొక్కలను స్థానిక గౌడ కులస్తులతో కలిసి సర్పంచ్ నర్సింగరావు నాటారు.బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన భూమక ఐలవ్వ (70) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. సోమవారం మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ ,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు లింగం,రాజు భగవాన్ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన షాదుల్ల పర్శరాములు (30) ఇటీవల మృతి చెందాడు. సోమవారం మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ,రూ. 5వేల అర్థిక సహాయం అందజేశారు.వారితోపాటుగా మాజీ బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు పాములపర్తి కర్ణాకర్, వార్డు సభ్యులు గణేష్, చెక్కలి నర్సింలు ,రమేష్ ,మేకల శ్రీనివాస్, తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి అర్థికసాయం

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన భూమక ఐలవ్వ (70) అనారోగ్యంతో ఇటీవల మృతి చెదింది. సోమవారం మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ,రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనతో పాటు సీనియర్ నాయకులు లింగం,రాజు భగవాన్ తదితరులున్నారు.

వృద్ధులకు ఆహార పదార్థాల పంపిణీ

నవతెలంగాణ- గజ్వేల్

మహనీయుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొమురవెల్లి కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం నందు ఉన్న వృద్ధులకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా కొండ పోచమ్మ దేవస్థానం నందు కూడా వృద్ధులకు ఆహార పదార్థాలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమం ముగించుకొని వస్తున్న సందర్భంలో మార్గం మధ్యలో గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఆశాజ్యోతి లో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహనీయుల ఫౌండేషన్ అధ్యక్షులు జీడిపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు వేముల భాను ప్రసాద్, సాయి, కర్ణ, ప్రవీణ్, సందీప్, రాజు, సంతోష్, భరత్ ,వెంకటేష్, సాకేత్, నవీన్, మహేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏడు పాయల ఇఓ బదిలీ

నవతెలంగాణ -పాపన్న పేట

వివాదాల మధ్య ఎట్టకేలకు ఏడు పాయల ఇఓ సార శ్రీనివాస్ బదిలీ అయ్యారు. ఇటీవల వచ్చిన ఆరోపణ ల నేపథ్యం లో ఆయనను చాకరి మెట్ల సహకార ఆంజనేయ స్వామి (చిన్న గొట్టి మొక్కుల) ఆలయానికి బదిలీ చేస్తూ మంగళ వారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అర్ జెసి రామ కృష్ణ ఇచ్చిన విజిలెన్స్ రిపోర్ట్ మేరకు ఇఓ ను బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.ఆయన స్థానంలో సంగా రెడ్డి జిల్లా గణేష్ గడ్డ ఆలయ ఈఓ గా పని చేస్తున్న మోహన్ రెడ్డి కి (ఎఫ్ఏసి) గా నియామకం చేశారు.

కొమురవెల్లి ఒగ్గు కళాకారునికి నంది అవార్డు

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి ఒగ్గు కళాకారునికి అరుదైన గౌరవం దక్కింది తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మల్లన్న ఆలయ ఆస్థాన ఒగ్గు పూజారి సింగారపు ఓదయ్య హైదరాబాదులోని త్యాగ రాయ గాన సభ కళా సుబ్బారావు కళా వేదిక లో నంది అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఒగ్గు పూజారి ఓదెలు మాట్లాడుతూ ఒగ్గు కథ కళా రంగంలో విశిష్టమైన కృషి చేసిన ఫలితంగా 2023 మహానంది జాతీయ పురస్కారానికి అర్హత సాధించానని తెలిపారు. తన జీవిత కాలమంతా కొమురవెల్లి మల్లన్న ఆస్థాన ఒగ్గు పూజారిగా సేవలు కొనసాగించడంతోపాటు అంతరించిపోతున్న ఒగ్గు కథ కళారంగాన్ని అభివృద్ధి పరచడానికి తనవంతు కృషి చేస్తా అన్నారు. ఇలాంటి అవార్డులు అందుకున్నపుడే ఒగ్గు కథ కళాకారునికి సరియైన గుర్తింపు లభించిందన్న సంతృప్తి దక్కుతుందన్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కొండపాక



సీఎం సహాయ నిధి పేదలకు వరం అని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు మంగళవారం రోజున అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఈగ రామ్ రూ 60 వేలు (తపస్ పల్లి) నవీన్ కుమార్ 60వేలు (చిన్న కిష్టాపూర్) కనకయ్య రూ 17500 (కుకునూరు పల్లి) చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అన్నారు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు చెక్కులు తీసుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మంత్రి హరీష్ రావు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవి నర్సింలు శ్రీకాంత్ పాల్గొన్నారు.

నీరుగారుతున్న మిషన్ భగీరథ

- బేగంపేటలో ప్రమాదకరంగా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్
- ఇనుప చువ్వలు తేలి శిథిలావస్థలో..
- కన్నెత్తి చూడని మిషన్ భగీరథ అధికారులు
- త్వరితగతిన చర్యలు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి





నవతెలంగాణ-బెజ్జంకి

గత ముప్పై ఎండ్ల క్రితం నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న మిషన్ భగీరథ పథకంలో పురాతన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌కు రంగులు వేయడంతో నూతనంగా కనిపించింది. ఇంతవరకు బాగానే ఉన్న పురాతన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పై భాగంలో పగుళ్లు ఏర్పడి గత ఏడాదిగా ఎల్లప్పుడూ నీరుగారుతోంది.దీంతో వాటర్ ట్యాంక్ ఇనుప చువ్వలు దర్శనమిస్తూ ప్రమాదకరంగా మారిందని..ఎప్పుడూ ఏ ప్రమాదం సంభవిస్తుంతో తెలియని దుస్థితి నెలకొందని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు.వాటర్ ట్యాంక్ ప్రమాదకర స్థాయిలో ఉన్న మిషన్ భగీరథ అధికారులు కన్నెత్తిచూడడం లేదని..దీంతో ప్రభుత్వ మిషన్ భగీరథ లక్ష్యం నీరుగారుతోందని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత మిషన్ భగీరథ అధికారులు త్వరితగతిన స్పందించి శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన వాటర్ ట్యాంక్ పై తగు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పంచాయతీ కొనుగోలు చేసిన భూమి కబ్జా?

సర్పంచ్ బాపు రెడ్డి హయాంలో ఓవర్ వాటర్ ట్యాంక్ ల నిర్మాణం కోసం స్థానికుడు టప్ప రాంరెడ్డి దగ్గర సుమారు 0.07 గుంటల భూమిని గ్రామ పంచాయతీ కొనుగోలు చేసిందని..గ్రామంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు, అధికారుల అలసత్వం వల్ల నేడు 0.05 గుంటల భూమిని ఇతరులు కబ్జా చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టారని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.వాటర్ ట్యాంక్ ల నిర్మాణం కోసం కొనుగోలు చేసిన భూమిని అక్రమించిన వారిపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి కబ్జా గురైన భూమిని స్వాదీనం చేసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-రాయపోల్



బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని రాయపోల్ వైస్ ఎంపీపీ చెరుకు రాజిరెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలం రామారం గ్రామానికి చెందిన సిలివేరి స్వామికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం ప్రగతి బాటలో నడిచినట్లని పేర్కొన్నారు.నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రవేశపెడుతూ నిరంతరం వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యానికి గురైట్కు ప్రాణాలను పోగొట్టుకోవద్దన్న సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు సీఎం సహాయనిధి పథకం ద్వారా వారిని ఆదుకోవడం కోసం సీఎం సహాయనిధి చెక్కులు అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ది పొందాలని తెలియజేశారు. ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు,ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతోటి పేదలకు సీఎం సహాయనిధి కింద అనేక మందికి లబ్ది చేకూరుతుందని నిరుపేదలకు అండగా నిలుస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హనుమంతు,చెరుకు చంద్ర రెడ్డి,రెడ్డబోయిన నర్సింలు పాల్గొన్నారు.

మానవీయ విలువలపై చాగంటి ప్రవచనాలు

నవతెలంగాణ-సిద్దిపేట



సెప్టెంబర్ 30 ,అక్టోబర్ 1, 2 రోజున మానవీయ విలువలు అంశంపై చాగంటి కోటేశ్వరరావు తన ప్రవచనాలను సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినిపించనున్నట్లు సిద్దిపేట ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షులు నందిని శ్రీనివాస్ తెలిపారు. చాగంటి ప్రవచనాల పోస్టర్ ను సిద్దిపేట ఉత్సవ కమిటీ రామరాజ ట్రస్ట్ భవనంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంప శ్రీనివాస్, కృష్ణమాచార్యులు, నందిని శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు సిద్దిపేటను అన్ని రంగాలలో రాష్ట్రంలో ముందు ఉంచారని , ఆధ్యాత్మిక రంగంలో కూడా ముందు ఉంచాలని, మానవీయ విలువలను సమాజానికి అందించాలనే ఉద్దేశంతో చాగంటి కోటేశ్వరరావును ఒప్పించి మూడు రోజులపాటు ప్రవచనాలను మంత్రి ఇప్పిస్తున్నారని తెలిపారు. నేటి సమాజంలో, టెక్నాలజీ పై ఆధారపడి బ్రతుకుతున్న యువతకు, ఈ హైటెక్ యుగంలో మానవీయ విలువలను తెలుపాలని ఉద్దేశంతో మూడు రోజుల పాటు ప్రవచనాలను ఇప్పిస్తున్నారని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల నుండి 8:30 గంటల వరకు చాగంటి వారి ప్రవచనాలు ఉంటాయని, అంతకు ముందు నాలుగున్నర గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ప్రవచనాల అనంతరం ప్రసాదంతో పాటు, అల్పాహారం ఉంటుందని తెలిపారు. సుమారు 20వేల మంది ప్రవచనాలను వినడానికి వచ్చే అవకాశాలు ఉన్నాయని, వారందరికీ సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కొర్తివాడ లక్ష్మణ్, మధుసూదన్, అంజయ్య, శ్రీకాంత్, పోశెట్టి శ్రీకాంత్, అనిల్, శ్రీనివాస్, రాజు, బచ్చు రమేష్, శరభయ్య, అయిత నాగరాజు, శ్రీనివాస్, రాములు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

19వ రోజుకు చేరుకున్న సమ్మె

- విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె
- ఉద్యోగుల వెతలను పట్టించుకోని ప్రభుత్వం

ఉద్యోగుల డిమాండ్లు ఇవే..

- సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రేగులైజ్ చేయాలి
- వెంటనే వేతన స్కేల్ ని అమలు చేయాలి
- సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలి
- ప్రతి ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5 లక్షలు భీమా సౌకర్యం కల్పించాలి
- విద్యా శాఖ నియామకాల్లో వేటేజీని కల్పించాలి

డిమాండ్లను వెంటనే అమలు చేయాలి





నవతెలంగాణ-వర్గల్

రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి అన్ని జిల్లా కేంద్రాల్లోని కలక్టరేట్ వద్ద విద్యాశాఖ సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 21000 మంది కాంట్రాక్టు ఉద్యోగులుగా వివిధ హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా డిపిఓ స్థాయి, మండల స్థాయి మరియు స్కూల్ స్థాయిలో 940 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఈ శాఖలో పనిచేసేవారు గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇప్పటి వరకు ఉద్యోగ భద్రతకు నోచుకోలేదు! ఈ సమగ్ర శిక్ష ఉద్యగాల్లో ముఖ్యంగా డిఈఓ, ఎంఈఓ, కార్యాలయాల్లో కంప్యూటర్ ఆపరేటర్లు గా, డేటా ఎంట్రీ ,టెక్నికల్ పర్సన్స్ ఉన్నారు. డి - ఎం ఎల్ టి, ఏ ఎస్ ఎం, మండల స్థాయిలో భవిత కేంద్రాల్లో కొంత మంది ఉద్యోగులు ఉన్నారు. కె జి వి బి ల్లో, యూ ఆర్ ఎస్ స్పెషల్ ఆఫీసర్స్ గా పనిచేస్తున్నారు. అలాగే పి ఈ టి, కంప్యూటర్ టీచర్లు, వాచ్ మేన్ , కుక్, ఇతర హోదాలో కొంత మంది ఉద్యోగులు ఉన్నారు. జిల్లా, మండల వ్యాప్తంగా కీలక పనులలో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. అర్హతలు ఉన్నప్పటికీ తమకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదని వాపోతున్నారు.

భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు, 2018 పీఆర్సీ కమిటీ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి ఇస్తున్న జీతం కాంట్రాక్టు ఉద్యోగికి ఇవ్వాలని అని నిర్ణయం జరిగింది. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. 19 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉద్యోగాల్లో విధులను నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఎక్కువ శాతం పేద, మధ్యతరగతి చెందినవారు ఉన్నారు. పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ, ఒడిశా, రాష్ట్రాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను రేగులైజ్ చేశారు. మన రాష్ట్రంలో కూడా కాంట్రాక్టు ఉద్యోగులను రేగులైజ్ చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఇప్పటికైనా తమ డిమాండ్లను నెరవేర్చాలని విన్నవిస్తున్నారు.

అందరికి ఉద్యోగ భద్రత కల్పించాలి

15 సంవత్సరాలు గా పనిచేస్తున్నాం. అన్ని అర్హతలు ఉన్న ఇప్పటివరకు ఉద్యోగ భద్రత కల్పించలేదు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా డిమాండ్లను అమలు చేయాలి.

- డి. నవీన కుమార్, జిల్లా జె ఏ సి జనరల్ సెక్రటరీ



పేస్కేల్ అమలుచేయాలి

ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా సమగ్ర శిక్ష ఉద్యోగులకు పే స్కెల్ అమలు చేయాలి. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. ఉద్యోగులకు ఆరోగ్య భీమా, జీవిత భీమా సౌకర్యం కల్పించాలి. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా మన రాష్ట్రంలో అమలు చేయాలి.



- సొప్పరి కరుణాకర్, జిల్లా ట్రెజరీ సభ్యులు

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సహకారంతో మల్లుపల్లి మరింత అభివృద్ధి

- సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్

నవతెలంగాణ-మిరు దొడ్డి



గ్రామాలు అభివృద్ధి చెందడానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంతగానో సహకరించడం జరుగుతుందని మల్లుపల్లి సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మల్లుపల్లి గతంలో ఇలాంటి అభివృద్ధి జరగకుండా ఉండడం చూసి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కలవగా గ్రామానికి ప్రత్యేకంగా సిసి రోడ్ నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలతో సిసి రోడ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్ అండ్ బి రోడ్డు వైపు 30 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు .వాటితోపాటు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాలుగు కోట్ల 58 లక్షలతో చెక్ ద నిర్మాణం కూడా వెళ్లి వాగు పై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామం స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దడానికి గ్రామ పంచాయతీ నుండి కూడా నిధులు ఖర్చు చేస్తూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా గ్రామ పంచాయతీ ఏర్పాటుకు 25 లక్షల రూపాయలు ప్రజలకు వైద్య సేవల కోసం ఆసుపత్రి కి 16 లక్షల రూపాయలు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలను అందించాలని తెలిపారు. స్మశాన వాటిక నిర్మాణానికి 16 లక్షలు అందించారన్నారు. మల్లుపల్లి గ్రామానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రి హరీష్ రావు సహకారంతో మరింత అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ సిద్ది భారతి భూపతి గౌడ్ కోరారు.

రాష్ట్రమిచ్చిన పార్టీని ఆదరించడం విధేయత

నవతెలంగాణ-బెజ్జంకి



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో యువకుల అత్మహత్యలతో రాజకీయ పబ్బం గడిపిన చరిత్ర అనాటి టీఆర్ఎస్ పార్టీదనిచ, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దనే గొప్ప సంకల్పంతో తెలంగాణ రాష్ట్రమిచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేననిచ రాష్ట్రమిచ్చిన పార్టీని ఆదరించడం మన విధేయతని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జీ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మండల పరాధిలోని దాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కవ్వంపల్లి హజరై కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అత్మగౌరవం కోసమే తుక్కుగూడ విజయభేరి సభలో సోనియా గాంధీ ఆరు గ్యారంటీలను ప్రకటించిదని రానున్న ఎన్నికల్లో రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీని అదరించాలని కవ్వంపల్లి విజ్ఞప్తి చేశారు. రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, నియోజవర్గ యువజన ఉపాధ్యక్షుడు శానగొండ శ్రావణ్, మండల,గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించాలి

- నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



దుబ్బాక మండల కేంద్రంలోని ఐసిడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన సమ్మె 9 వరోజు కు చేరుకుంది. ఈ సమ్మెకు మంగళవారం తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ ప్రభుత్వం తీర్చలన్నారు.అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26000/- ఖచ్చితంగా చెల్లించి, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి కోరారు. అదేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులందరికీ గ్యారెండిటీ చెల్లించాలినీ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ (ప్రయోజనాలు) టీచర్లకు 10 లక్షలు,హెల్పర్లకు 5 లక్షలు చెల్లించాలినీ, జీవితంలో సగం పెన్షన్ ఇచ్చేందుకు నిర్ణయించాలినీ కోరారు. 60 సంవత్సరాలు తర్వాత అంగన్వాడీ వర్కర్లు వాలంటరీ రిటైర్మెంట్ అడిగితే వాళ్లకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తప్పనిసరిగా కల్పించాలినీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అధిష్టానంతో అంగన్వాడీల వర్కర్ల సమస్యలపై చర్చించి వారికి ఉపయోగపడేలాగా మేనిఫెస్టో ఉండేలా నా వంతు కృషి చేస్తానని అంగన్వాడి వర్కర్లకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 'టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ' కర్నల్ శ్రీనివాసరావు, మంచాల మల్లేశం, ఎల్లం, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి

నవతెలంగాణ-మద్దూరు: మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా వాడ వాడాలా వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారు, మండల కేంద్రంలో రామాలయ యూత్ ఆధ్వర్యంలో. వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు పానుగంటి తిరుపతయ్య , యూత్ నాయకులు, పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

నవతెలంగాణ రాయపోల్

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని సోమవారం రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వాడ వాడలో విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో ప్రతిష్టించారు. వినాయకుని కోసం ఏర్పాటుచేసిన మండపాలను విద్యుత్ కాంతుల దీపాల తోటి మామిడి తోరణాలు అరటి ఆకులు పూలమాలతో అంగరంగ వైభవంగా సుందరంగా తీర్చిదిదారు. ఉదయం, సాయంత్రం ప్రతి రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భజనలు, భక్తి పాటల తోటి ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పోలీస్ శాఖ వారు శాంతిభద్రతలు, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా జాగ్రత్త నిబంధనలు పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలని వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలకు సూచించడం జరిగింది. మండపాల వద్ద అసాం ఘిక, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించ డం జరిగింది. భక్తులు అన్నీ జాగ్రత్తలు తీసుకుంటూ గ్రామాలలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DIST. JUDGE,AT SANGAREDDY
I.A.NO. 50 OF 2021
IN
A.S.NO. 34 OF 2016

Between :
DodlaSathaiah & another.
... Petitioners / Petitioners / Appellants.
AND
Dodla Narsimloo & others.
... Respondents / Respondents / Respondents.

To
Jyothi D/o. Late D. Sathaiah, Aged 23 years, Occ: House Hold, R/o. Yeddumailaram (V), Kandi (M), Sangareddy Dist. (R-23)

NOTICE

Whereas the petitioner / appellant filed the the above case against you & others. The case is posted on 10-10-2023 for your appearance before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
K. KRISHNA RAO,
CH. RAJ KUMAR,
Advocates,
Sangareddy.

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE: RANGA REDDY DIST. AT L.B.NAGAR.
O.S.No. 682 OF 2022.

Between:-
Chegu Buchilingam. .....Plaintiff.
A N D
Chegu Shivalingappa & another. .....Defendants.

To, Defendants 96.

96. Smt.K.Satyavathi W/o K.V.R.Prasad, age 49 years, Occ: Home Maker, R/o Qr.No.3836, Type III, Ordnance Factory Estate, Eddumailaram, Medak District - 502 205.

Take notice that the above O.S. No. 682 of 2022 filed for partition and separate possession of the 1/5 th share of the plaintiff out of the suit schedule properties situated at Chegur village, Nandigama Mandal (old Kothur Mandal) Ranga Reddy Dist. (old Mahboob Nagar Dist.) on the file of the IV Addl. Dist. Judge, Ranga Reddy Dist. at L.B. Nagar, the above suit is posted on 13-10-2023, for your appearance in person or through advocate, failing which the case will be decided in your absence.

BY ORDER OF THE COURT
Mohd. Mazhar Ali,
Advocate.
H.No.12-2-800/50,
Dilshad Nagar Colony,
Colony, Rethi Bowli, Hyd-28.
Ph: 9246375870.
Counsel for Plaintiff.

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
O.S.No. 102 OF 2023

Between:
Sri. Julakanti Srinivas, ...Plaintiff
AND
Smt. Ruhiunnisa Begum & Others, ...Defendants

NOTICE

To
D3 - Sri P. Venkata Subba Reddy S/o P. Sarva Reddy, Aged 43 years, Occ: Business,
D4 - Sri. BottaDeepthi, W/o P.V Subba Reddy,Aged 38 years, Occ: Business, D3 & D4 both are R/o Flat NO 404, Plot No 39, Dhyanish Homes, Hanuman Nagar, Puppalguda, Manikonda, Rajend-ranagar (M), R.R District - 500089.
D5 - Sri Mettukuru Suresh Prasad Reddy, S/o M. Ramana Reddy,Aged 47 years, Occ: Business, R/o H No. 4-52, Matumadugu(V), Nellore Dist.
D6 - M/s Nayab Real Estate Group and Marketing, Rep: its Managing partner, Syed Shadab S/o Syed Akbar,O/o Plot No 11, Opp: MRF Colony, NH-65, Nayed Colony, Maddikunta, Sad ashivpetTaluq, Sangareddy Dist
......Defendant No.3 to 5

Whereas the Plaintiff filedabove suit for recovery an amount of Rs.1,00,00,000/- against all of you, and the above case is posted on 04-10-2023 at 10:30 AM., for your appearance is required. On the said date and time in above said Court you have to appear either in person or through Advocate if you are fail to appear before the above said court in any reasons the suit sh all decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN,G. NAGISHETTY,MD. ADIL, M.DEVI, K.VENKATESH, G. RAKESH,
Advocates,
Sangareddy.

IN THE COURT OF HON'BLE II nd ADDL. JUNIOR CIVIL JUDGE AT:SANGAREDDY
O.S.NO. 625 OF 2023

Between :-
1. Sri M.Narmada @ Rachana, W/o.Late Sri.M.Thirumal Reddy, Occ:House Wife
2. Sri M.Gouri Priya, D/o. Late Sri M.Thirumal Reddy, Occ: Student
3. M.Shyamnth Reddy, S/o. Late Sri M.Thirumal Reddy,Occ: Student

All are R/o.H.No.5-88, Yelkur Village, Maldakal Mandal, Mahaboobnagar District.
.....Plaintiffs

AND

1. P.Gangadhar Reddy, S/o.Janardhan Reddy, Occ:Pvt.Empolyee, R/o.H.No.16-11-19/6/506, Vijetha Millennium Tower, Saleem Nagar, Malakpet, Hyderabad.
2. All Concerned
.....Defendants

To,
All Concerned

Take notice that the plaintiffs herein filed the above suit for declaration, declare them as the legal heirs of Late Sri.M.Thirumal Reddy and possessors of the Schedule of Property, as flat legal heirs all that the property bearing no.302,, admeasuring 1000 Sq.Ft, 3rd Floor, on plot No.4 Part, the building known as Lakshmi Nivas, Jaya Lakshmi Nagar, Situated at the Ameenpur Village, Patancheru Mandal, Sangareddy Dist, The Hon'ble court has pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **26-09-2023** at 10.30 a.m. before the Hon'ble Court for any objections. If any person/s, is/are having any objection he/she/they may approach the Hon'ble court. either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence and therefore you may appear before this Hon'ble court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence this Notice.

(BY ORDER OF COURT)
M.Anil Kumar,
B.Ravi Kumar Reddy,
Advocates
MIG-2102, BHEL,
RC Puram, Hyderabad.

పబ్లిక్ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ యగు1) గౌరబోయిన వెంకటయ్య తండ్రి కీ.శే. ఓదయ్య, వయస్సు: 68 సం.లు, వృత్తి వ్యవసాయము. 2) వండుగ మల్లయ్య తండ్రి కొమురయ్య, వయస్సు 65 సం.లు, వృత్తి: వ్యవసాయము ఇద్దరి నివాసము చెంచల్ చెర్వుపల్లి గ్రామము, మండలము: కోహెడ జిల్లా: సిద్దిపేట గ్రార్లు తేది: 12-05-1998 రోజున కాచాపూర్ గ్రామము, మండలము కోహెడలో గల సర్వేనెం. 394/అ గల దానిలో ఒక్కొక్కరు విస్తీరణము ఎ1గం., ఎ1-04 గుంటలు మొత్తం విస్తీర్ణం ఎ2-08 గుంటల భూమిని, పట్టా కబ్జాదారులైన గౌరబోయిన సాయిలు నుండి పైన తెలిపిన ఇద్దరు నా క్లయింట్స్ చెరి సమానముగా కొనుగోలు చేసినారు. అప్పటి నుండి ఈ రోజు వరకు ఇట్టి పైన తెలిపిన, భూమిని నా ఇద్దరు క్లయింట్స్ సాగుచేసుకుంటూ అనుభవిస్తున్నారు.

ఇట్టి భూమికి 1) తూటి ప్రభాకర్ రెడ్డి తండ్రి: మల్లా రెడ్డి, 2) తూటి సౌజన్య భర్త: ప్రభాకర్ రెడ్డి ఇద్దరి నివాసం చెంచల్ చెర్వుపల్లి గార్లు దొంగ పట్టా పాసుబుక్కులు సృష్టించినారు. కాని ఇట్టి భూమిపైన తూటి ప్రభాకర్ రెడ్డి మరియు అతని భార్య సౌజన్యకు ఏవిధమైన హక్కు, అధికారం లేదు కాబ్జాలో కూడా లేదు. ఈ విషయంగా నా క్లయింట్స్ యగు గౌరబోయిన వెంకటయ్య, వండుగ మల్లయ్య గార్లు, తూటి ప్రభాకర్ రెడ్డి, తూటి సౌజన్య గార్ల యొక్క దొంగ పట్టా పాసుబుక్కలను రద్దు చేయమని హుస్నాబాద్ గౌరవ మొదటి అడిషనల్ సివిల్ కోర్టులో కేసు (దావా) వేసినారు. ఇట్టి కేసు నెం. O.S. NO. 41/2023 ప్రస్తుతం ఈ కేసు కోర్టు విచారణలో కొనసాగుతుంది.

ఈ మధ్య కాలములో పైన తెలిపిన నా క్లయింట్స్‌కు తెలియ వచ్చిన విషయము ఏమనగా కోర్టు వివాదములో వున్నటువంటి పైన తెలిపిన భూమికి సంబంధించి ఇతరులు క్రమ విక్రమాలు చేయదానికి ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

కావున పైన తెలిపిన భూమికి పైన తెలిపిన నాయొక్క ఇద్దరు క్లయింట్స్ పట్టాదారులు, హక్కుదారులు, అనుభవదారులు.

ఎవరైనా పైన తెలిపిన భూమికి సంబంధించి తూటి ప్రభాకర్ రెడ్డి, తూటి సౌజన్యలతో క్రయ, విక్రయాలు చేసినటో కొనుగోలు చేసిన వారికి ఏవిధమైన హక్కు, అధికారం, సంక్రమించదు, మరియు కోర్టు తీసుకొనే చర్యకు బాధ్యులు కాగలరు.

కావున ఈ విషయంను ఈ పబ్లిక్ ప్రకటన ద్వారా సాధరణ ప్రజానీకానికి తెలియ చేస్తున్నను.

సుంకరి అశోక్ కుమార్
న్యాయవాది, M.A. LL.B.
హుస్నాబార్
ఫోన్: 9490929302

నిబంధనలకు విరుద్ధంగా వైన్‌షాప్

- కనీసం సూచిక బోర్డు కూడా లేదు
- పట్టించుకోని ఎక్సైజ్ పోలీసులు

నవతెలంగాణ-మిరు దొడ్డి



అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో గల ఓ వైన్స్ షాప్ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఆ వైన్స్ షాప్‌లో నిబంధనలకు విరుద్ధంగా 21 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న వారికి మద్యాన్ని విక్రయిస్తున్నా ఎక్సైజ్ శాఖ పోలీసులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. స్థానికులు ఈ విషయాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.

మట్టి గణపతులను ప్రతిష్ఠించండి


నవతెలంగాణ-మర్కుక్



పర్యావరణాన్ని కాపాడాలని సామాజిక కార్యకర్త తాండ బాలకృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో మట్టి గణపతిని విగ్రహాలను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంపిణీ చేశారు. పాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు నీటిలో వేయడం వల్ల అందులో జీవించే జలచరాలకు హాని కలుగుతుందన్నారు. విఘ్నాలను తొలగించే వినాయకుడిని మట్టితో పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ


నవతెలంగాణ-చేర్యాల



వినాయక చవితి పండుగ సందర్భంగా సోమవారం వికాస్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ యాజమాన్య భాగస్తులు కాపర్తి రాజేశం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన గణపతి విగ్రహాలనే పూజించాలని కోరారు. తమ సంస్థ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాల నుంచి మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్తులు దొడ్డన శ్రీనివాస్ రెడ్డి, బర్రె శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎలియాస్, కరస్పాండెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అన్నదాత మృతి

నవతెలంగాణ-దౌల్తాబాద్



అనారోగ్యంతో బాధపడుతూ అన్నదాత చెందిన సంఘటన మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముత్యం దారి సత్తయ్య 60 మూత్రపిండాల వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు సత్తయ్య మృతితో దౌల్తాబాద్ పట్టణ శోక సముద్రంలో మునిగిపోయింది.

మద్దూరు ఎస్సైని సన్మానించిన మజీద్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు ఎస్సై షేక్ యూనుస్ అహ్మద్ అలీని మద్దూరు మజీద్ కమిటీ సదర్ ఎండి షకీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ నాయకులు అజార్ అహ్మద్, అక్బర్ అలీ, జానీ, అఫ్సర్ అలీ, తదితరులు పాల్గొన్నారు